
# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 14 | Issue 10 | అక్టోబర్ 2024



గొప్ప పర్వతమా, జెరుబ్బాబెలును అడ్డగించుటకు నీవు ఏమాత్రపు దానవు? నీవు చదునుభూమి వగుదువు.... అతడు పైరాయి తీసికొని పెట్టించును.
– జెకర్యా 4:7

## సర్వశక్తిమంతుడైన దేవుడు

సర్వశక్తిమంతుడైన దేవుని ముందు నీవు ఎంతటివాడవు ?

నేనెంతటివాడను
2 సమూ 7:18

# ప్రథమ పంక్తి



## ఎల్షద్దాయ్
## (సర్వశక్తిమంతుడు)

తండ్రి యైన దేవునికి అనేక పేర్లు ఉన్నాయి, అందులో ఒకటి ఎల్షద్దాయ్. దేవుడు-అంటే సర్వశక్తిమంతుడు అని అర్థం. ఆయన సర్వశక్తివంతుడైన దేవునిగా నిర్గమ 5:22 లో మన పితరులకి తనని తాను బయలుపరచుకున్నారు. ఈ వాక్య భాగంలో, దేవుడు మోషేకు తన వాగ్దానాన్ని ఇస్తూ, తన సన్నిధి అతనికి తోడుగా ఉంటుందనీ", నీ దేవుడైన యెహోవాను నేనే" అని వాగ్దానం చేయడాన్ని మనం చూడగలం. మానవ చరిత్ర అంతటిలోనూ, మన రోజువారి జీవితాలలో, మన మిషను ఫీల్డ్‌లలోనూ సర్వశక్తివంతుడైన దేవుని అద్భుత ఘనకార్యాలకు మనం సాక్షులుగా ఉంటూ ఉన్నాం. ఎల్షద్దాయ్ అంటే, సమస్తం చేయగల శక్తి గలవాడు, సమస్తానికీ చాలినవాడు అని అర్థం. అన్ని విషయాలలోనూ దేవుడు మనకి చాలినవాడు లేక తగినవాడు అని అర్థం. సర్వశక్తి గల దేవుడు, మహత్త్వము గల దేవుడు మనకు అగోచరుడు అని యోబు మనకు తెలియజేస్తున్నాడు (యోబు 37:23) (ఎ) సర్వశక్తిమంతుడు అనే ఈ పదం దేవుడు తన చిత్త ప్రకారం సమస్తాన్నీ చేయగల శక్తి గలవాడనీ, ఆయన ఉద్దేశాలను పూర్తి చేయకుండా ఆపగలిగిన శక్తి ఎవ్వరికీ లేదని కూడా మనకు తెలియజేస్తుంది. దానియేలు 4:35. (బి) ఆయన తనకు నచ్చినట్లు చేయగల శక్తివంతుడు (కీర్తనలు 115:3), (యెషయా 46:9-10): "దేవుడను నేనే మరి ఏ దేవుడు లేడు. నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదను". (సి) ఆయన శక్తి, ఇతర శక్తుల కంటే ఎంతో ఘనమైనది. ప్రతీ ఉదయం భూమి కంటే 8, 65000 మైళ్ళ మందమూ, 1.3 మిలియన్ రెట్ల బరువైన సూర్యుడ్ని తాను నిర్దేశించిన ప్రదేశంలో నిలుపుతూ,1 మిలియన్ డిగ్రీల వేడి, వెలుతురుల ఛాయలను మనకు చూపుతూ, ఆయన తన గొప్ప శక్తి సామర్థ్యాల నమూనాని మనకు చూపిస్తున్నారు. అలాగే ప్రతీ రాత్రి ఆకాశంలో- తన అత్యద్భుతమైన, అపరిమితమైన శక్తి తాలూకు చిరు నమూనాని ఆయన మనకు చూపిస్తున్నారు. ఆయన శక్తికి ఏదీ సాటి రాదు (కీర్తనలు 19).

ఇంతటి సర్వశక్తివంతుడైన దేవునికి మనకు గల బంధం ఏమిటి? అది ఆరాధన, భయం, ఆశ్చర్య సంతోషాలు, వణుకుతో కూడిన భయభక్తి యైన ఉండాలి (యెషయా 8:13). అలాగే అది సువార్తని అంగీకరించని వారికి తిరిగి ప్రతిదండనగా నిల వబోతోంది (2 థెస్స 1:8, కీర్తనలు 73), అలాగే ఈ నామం ప్రతిదండనకు వ్యతిరేకపదమైన ఆశ్రయ దుర్గముగానూ ఉంటుంది (కీర్తనలు 91:1-2)". సర్వశక్తివంతుడి నీడను నేను విశ్రమించెదను".

ఒకరోజు రాత్రి జార్ఖండ్ రాష్ట్ర సాహెబ్ గంజ్ ప్రాంతంలోని ఒక మారుమూల గ్రామమైన జోర్డిగ లోసువార్త పరిచర్యకి మన మిషనరీలు సువార్తికులు వెళ్లారు. అక్కడ కీర్తనలు పాడుతూ, సువార్త చెప్తూ కార్యక్రమం పూర్తి అయ్యేప్పటికీ అర్ధరాత్రి 12 దాటిపోయింది. ఆ మరుసటి రోజు తెల్లవారుజామున, గ్రామస్తులందరూ మూకుమ్మడిగా మన సువార్తికుని చుట్టుముడుతూ, రాత్రి మీరు పాడిన పాటల కారణంగా మా దేవుడు మా ఊరిని విడిచి వెళ్లిపోయాడు. మీరు ఎంత మూల్యమైనా చెల్లించి ఆయన్ని తిరిగి తీసుకురావాలి, లేకుంటే మీరు ఇక్కడి నుండి తిరిగి వెళ్లేదే లేదు అని భీష్మించుకుని కూర్చున్నారు. అందుకు మన మిషనరీలు ఏమాత్రం భయపడక, "యేసుక్రీస్తు పాటలు విని మీ దేవుడు ఈ ఊరు నుండి వెళ్ళిపోయాడు అంటే మా దేవుడు ఎంత శక్తి గల వాడో మాకు అర్థమైంది" అని బదులిచ్చారు. తమ దేవుడు వెళ్లిపోయిన కారణంగా మన వారు జరిమానా కట్టాలని, మరియు వివిధ రకాలుగా బెదిరించి ఆపద కలగజేయాలని చూసినా వారందరూ ఈ మాటలు విని మెల్లగా తోక ముడిచి వెళ్ళిపోయారు. ఇదే సత్యాన్ని మనం జెరుబ్బాబేలు జీవితంలో కూడా చూడగలం. తన ముందు ఉన్న గొప్ప పర్వతం లాంటి సవాళ్ళ విషయంలో అతను తన సొంతంగా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాడు. అయితే సర్వశక్తివంతుడైన దేవుడు అతనితో ఉన్నాడు, అతని ద్వారా అసాధ్యమైన కార్యాలను సాధ్యపరిచారు. ఆ సర్వశక్తి గల దేవుడు జెరుబ్బాబేలు ద్వారా ఎన్నో మంచి కార్యాలను ప్రారంభింప చేస్తూ, వాటిని పూర్తి చేయడానికీ అతనికి సహాయం చేశారు. అలాగే మన జీవితాల్లో కూడా ప్రతీ కష్ట-నష్టాల్లో ఆయన మనకు, మన పరిచర్యకు, మన కుటుంబాలకు తోడుగా ఉంటారు. ఎల్‌షద్దాయ్, మన జీవితంలోని ప్రతి అవసరానికీ చాలిన శక్తి గల దేవుడు!

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

నీ దేవుడైన యెహోవా నీమధ్య ఉన్నాడు. ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును, ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషించును, నీయందు తనకున్న ప్రేమనుబట్టి శాంతము వహించి నీయందలి సంతోషముచేత ఆయన హర్షించును. జెఫన్యా 3:17

దేవుని శక్తిపై నమ్మకం ఉంచుతూ ఆయన చిత్తాన్ని నెరవేర్చాలని అనుకునే దేవుని బిడ్డలకు అసాధ్యమైంది ఏదీ ఉండదు – డేవిడ్ ప్లాట్

యెహోవా, నిన్ను పోలినవాడెవడును లేడు, నీవు మహా త్మ్యము గలవాడవు, నీ శౌర్యమునుబట్టి నీ నామము ఘనమైనదాయెను. యిర్మీయా 10:6

దేవునికై చేసే క్రియలు దైవిక శక్తి ద్వారా మాత్రమే కొనసాగించబడతాయి. సంఘమనే జీవి ఆత్మీయ యుద్ధాలు చేపడుతూ ఉంటుంది కాబట్టి: దేవుడు నిర్దేశించిన పనుల్ని ఆ ఆత్మీయ శక్తి ద్వారా మాత్రమే చేయగలం

– జిమ్ సింబాల

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



సువార్త అందరిని భారతీయులకు సువార్త అందించే పరిచర్యలో నా తోటి భాగస్వాములైన మీ అందరికీ శుభాలు తెలియజేస్తున్నాను.

మన కేంద్ర కార్యాలయంలో ప్రతీవారం రెండుసార్లు ఉదయకాల వాక్య బృంద చర్చ జరుగుతుంది. చెన్నైలో ఉన్నప్పుడల్లా నేను ఆ బృంద చర్చలో పాల్గొనే అవకాశాన్ని కలిగి ఉంటాను. సెప్టెంబర్ 10వ తారీఖున అ.కా. 4:23-27 వచనాల మధ్య ఉన్న వాక్య భాగం గురించి చర్చ జరిగింది. అందులో, మొదటి తరం విశ్వాసులు తమ ఆస్తిపాస్తులన్నీ అపోస్తులుల పాదాల వద్ద ఎలా ఉంచగలిగారు? దాన్ని అందరి అవసరాల నిమిత్తం ఎలా పంచగలిగారు? అనే ధ్యానం కొనసాగింది. అలా అమ్మగా వచ్చిన డబ్బును అందరి అవసరాలకై చక్కగా పంచబడింది, తద్వారా ఎవ్వరికీ కొదువలేకుండా చూసుకున్నారు. అ.కా.4:34,35 వచనాలు-"భూములైనను ఇండ్లైనను కలిగిన వారందరూ వాటిని అమ్మి, వాటి వెల తెచ్చి అపోస్తులుల పాదముల యొద్ద పెట్టుచూ వచ్చిరి. వారు ప్రతివానికి వాని వాని అక్కరకొలది పంచి పెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపోయెను".

ప్రస్తుత కాలం నేపథ్యంలో ఇలా చేయడం సాధ్యమా అన్నదే పెద్ద ప్రశ్న. అప్పుడు వెంటనే నాకు ఎఫ్ఎంపిబి కూడా ఇదే విధంగా పనిచేస్తుంది కదా అనే ఆలోచన కలిగింది! మనం మన అర్పణలన్నీ ఒకచోట పోగువేసి, వాటిని మన పరిచర్య, మిషనరీల అవసరాలకై వినియోగించుకుంటాం. మనం ఆ అర్పణలు, మన మిషనరీల ఆయా బాధలలో ఉన్న వారి నిమిత్తం పంచిపెడుతూ ఉంటాం. మన ఎఫ్ఎంపిబి మొట్టమొదటి నాయకులు దైవ వాక్య సూత్రాల ప్రాతిపదికపైనే ఎఫ్ఎంబిని నడిపారు, దేవుడు తన వాక్యం ప్రకారమే ఎఫ్ఎంపిబిని రూపిస్తూ వచ్చారు. అందునుబట్టి దేవునికి వందనాలు.

**పుఖ్రాయన్ చర్చి సమస్య:** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పుఖ్రాయన్‌లో ఉన్న మన చర్చికి సంబంధించిన కొన్ని నిర్మాణ పనులను మనం ప్రారంభించాము. దానిని అక్కడ ఉన్న కొంతమంది ప్రజలు వ్యతిరేకిస్తూ ఆపివేశారు. మన చర్చికి అవసరమైన ఆ నిర్మాణ పనులను కొనసాగించడానికి వీలులేదని ఆ ప్రయత్నాలను ఆపివేయించడం జరిగింది. ఆ ఘర్షణ వాతావరణంలో చర్చి సిలువను, గేటును, ప్రహరీ గోడనూ పగలగొట్టడం జరిగింది. ఈ సంఘటనలో దేవుని జోక్యం కోసం, మన పనులు సజావుగా చేపడుతున్న ప్రయత్నాలకై మీరందరూ ప్రార్థించాలని మనవి చేస్తున్నాం.

**ఎఫ్ఎంసి వారి భేటీ:** ఈ నెలలో ఫైనాన్స్ మానిటరింగ్ కమిటీ (ఆర్థిక పద్దుల కమిటీ) వారి భేటీ రెండుసార్లు జరిగింది. వారు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన చిట్ట చివరి దస్త్రాలను సమర్పించడం జరిగింది.

**మన మిషనరీల పరిశుద్ధ వివాహం:** మన మిషనరీలైన సహోదరుడు ఎబినేజర్ శామ్యూల్ - శ్రీమతి జోత్స్న జయరాణిల పరిశుద్ధ వివాహానికి హాజరయ్యే అవకాశాన్ని దేవుడు నాకు కలిగించారు. వీరిద్దరూ మన సంఘానికి చెందినవారే మరియు మిషనరీలే. దేవుడు వీరిద్దరినీ దీవించి ఆశీర్వదించును గాక!

**కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ:** ఆగస్టు 24, 25 తారీఖుల్లో దేవుని కృప వలన మేనేజ్మెంట్ కమిటీ వారి భేటీ నిర్వహించబడింది.

**ప్రతిష్టాపన కమిటీ వారి భేటీ:** ఆగస్టు 26వ తారీఖున ప్రతిష్టాపనా అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ఆర్డినేషన్ కమిటీ వారి ప్రార్థనా కూడిక నిర్వహించబడింది.

ఎఫ్ఈఎస్ బోర్డు వారి భేటీ: ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సర్వసభ్య సమావేశం ఆగస్టు 25 తారీఖున జరిగింది. మన విద్యా సంస్థల ఎదుగుదలకు సంబంధించిన ఎన్నో ముఖ్యమైన నిర్ణయాలు ఇందులో తీసుకోవడం జరిగింది.

**గుజరాత్‌లో ప్రతిష్టాపన కూడిక:** గుజరాత్ రాష్ట్ర సూరత్ లో సెప్టెంబర్ 2వ తారీఖున సిఎన్ఐ గుజరాత్ డయాసిస్

బిషప్ గారైన ఘన రెవ సిల్వాన్స్ క్రిస్టియన్ గారు 28 మంది మిషనరీలను, సువార్తికులను దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమ ఘన నిర్వహణను బట్టి ఎఫ్ఎంపిబివారు డయాసిస్ బిషప్ గారికి, ఆఫీసు బేరర్లకు సర్వదా కృతజ్ఞులై ఉంటారని తెలియజేయడానికి ఎంతో సంతోషిస్తున్నాం.

**ఛత్తీస్‌ఘర్ సుదర్శన:** సెప్టెంబర్ 4 నుండి 8వ తారీఖుల మధ్యలో నేను, మన మిషను ఫీల్డు కార్యదర్శి గారు, ప్రాంతీయ కార్యదర్శి గారితో కలిసి ఛత్తీస్‌ఘర్ లో పరిచర్య చేస్తున్న మిషనరీలను, వారి కుటుంబాలనూ సందర్శించాను. వారితోను, వారి కుటుంబ సభ్యులతో గడిపిన సమయం మాకు ఎంతో ఆశీర్వాదాల్నీ, అనుభవ వృద్ధినీ అందించాయి.

**గౌహతి కార్యక్రమం:** గౌహతిలో 14న ప్రభుత్వ ఉద్యోగుల, వృత్తినిపుణుల, సంఘ నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉన్నత స్థాయిలలో ఉద్యోగాలు చేస్తున్న వివిధ విశ్వాసులు పాల్గొన్నారు. ఎఫ్ఎంపిబి పరిచర్యా దర్శనాన్ని మరింత లోతుగా వారికి పరిచయం చేయడానికి ఇది మాకు ఎంతో మంచి అవకాశంగా లభించింది.

15వ తారీఖున బోరో బాప్టిస్ట్ చర్చి అసోసియేషన్ వారికి సంబంధించిన 3 సంఘాలను మేము దర్శించాం. ఇవి గౌహతి నుండి 5 గంటల ప్రయాణంలో ఉన్న తుక్రాజహార్ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడ-ఎఫ్ఎంపిబి వారు, బోరో బాప్టిస్ట్ చర్చ్ అసోసియేషన్ వారితో కొన్ని అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేసాం. తద్వారా, అస్సాం రాష్ట్రంలో సువార్తను మరింత తీవ్రంగాను, ఈ సంఘాలతో సహాయ సహకారాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలోనూ మంచి సంబంధాలను నెలకొల్పి మరింత మంది మిషనరీలను అస్సాం రాష్ట్రంలో ప్రవేశించడానికి వీలు కలిగిస్తాయని భావిస్తున్నాం.

**అక్టోబర్ నెలలో నిర్వహించబోతున్న వివిధ కార్యక్రమాల కొరకు దయతో ప్రార్థించగలరు.**

**ఎన్ఐఎంలో సిసిసి శిక్షణ:** అక్టోబర్ నెల మొదటి వారంలో ఝాన్సీలో ఉన్న ఎన్ఐఎంలో వివిధ శిక్షణార్థుల కొరకు మిశ్రమ సంస్కృతుల ఉత్తర ప్రత్యుత్తర శిబిరాన్ని కలిగి ఉండబోతున్నాం.

**కర్ణాటక రాష్ట్ర వార్షిక సదస్సు:** అక్టోబర్ 11 వ తారీఖున కర్ణాటక రాష్ట్ర వార్షిక సదస్సు కలిగి ఉండబోతున్నాం. ఈ ప్రార్థనా కూడిక దైవ ఆశీర్వాదకరం అగుటకై ప్రార్థించగలరు.

**పూణే మొబలైజేషన్ వారి కూడిక:** అక్టోబర్ 12, 13 తారీఖులలో పూణేలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించబోతున్న మొబిలైజేషన్ ప్రార్థనా కూడికలలో పాల్గొన్నబోతున్నాను.

**హుబ్లీ సిల్వర్ జూబ్లీ:** హుబ్లీ ప్రాంత 25 సంవత్సరాల కృతజ్ఞతా కూడిక అక్టోబర్ 17వ తారీఖున ఉండబోతుంది. దేవుడు తన విశ్వాస్యతని ఘనంగా చూపిన ఈ ప్రాంత కృతజ్ఞతా కూడికకు నేను కూడా హాజరుకాబోతున్నాను.

తమిళనాడు ప్రాంత మిషనరీల సువార్తికుల ప్రార్థన కూడిక: అక్టోబర్ 23, 24 తారీఖుల్లో తమిళనాడు ప్రాంత సువార్తికుల, మిషనరీల ప్రార్థనా కూడిక ఉండబోతుంది, అందులో నేను పాల్గొనబోతున్నాను.

**సెంట్రల్ జోను ఆత్మీయాభివృద్ధి కూడిక:** అక్టోబర్ 25వ తారీఖున, పెరియామలైలో కేంద్ర ప్రాంతంలో పరిచర్య చేసే మిషనరీల కొరకు ఆత్మీయాభివృద్ధి జీవ కూడిక ఉండబోతుంది. ఈ కూడికలో, ఇతర దైవ సేవలతో పాటు నేను కూడా వర్తమానం ఇవ్వబోతున్నాను.

**ఢిల్లీలో మిషన్ కాన్ఫరెన్స్:** అక్టోబర్ 31 తారీఖున ఢిల్లీలో మిషను కాన్ఫరెన్స్ ఉండబోతుంది. ఆ సదస్సులో వర్తమానం అందించుటలో దైవ కృప కొరకు ప్రార్థించగలరు.

పైన తెలియజేసిన ప్రార్థనా కూడికల కొరకు దయతో ప్రార్థించగలరు. దేవుడు ఆయా కార్యక్రమాల్లో బహుగా సహాయం చేసి ఆ కూడికలలో దేశం పట్ల దేవుని ప్రణాళిక నెరవేరునట్లు ప్రార్థించగలరు. మీ త్యాగభరిత ప్రార్థనలు, ఇతర సహకారాలు ఎఫ్ఎంపిబి ఈ దేశాన్ని తన దర్శనంతో చేరుటలో సహాయపడగలవు. మేము కూడా మిమ్మల్ని నిరంతరం మా ప్రార్థనల్లో జ్ఞాపకం చేసుకుంటూ ఉన్నాం. దేవుడు మీ అందరికీ తోడుగా ఉండును గాక!

ప్రభువు పరిచర్యలో మీ సహ పరిచారకుడు



**జాన్ బెర్లిన్ ఎస్**

# గొప్ప పర్వతమా, నీవు ఏ మాత్రపు దానవు?

దేవుడు ఈ సంవత్సరం మన సంస్థకు, "నీవు ఏ పాటి వాడవు" అనే శీర్షికను అనుగ్రహించారు. ప్రతి నెలా మనం ఈ శీర్షికని ధ్యానిస్తూ ఉండగా, ఈ నెలలో జెకర్యా 4:7 లో ఉన్న, "గొప్ప పర్వతమా, జెరుబ్బాబేలును అడ్డగించుటకు నీవు ఏ మాత్రపు దానవు. నీవు చదును భూమి యగుదువు, కృప కలుగును గాక కృప కల ఁగును గాక అని జనులు కేకలు వేయగా అతడు పై రాయి తీసుకుని పెట్టించును" అనే వాక్యాన్ని ధ్యానిద్దాం. ఈ వాక్యంలో చెప్పబడిన గొప్ప పర్వతం ఏమిటి? దీన్ని అర్థం చేసుకోవడానికి మనం జెరుబ్బాబేలు జీవితాన్ని, అందులోని ప్రాముఖ్యతలను గమనిస్తూ, అతని మ-ఁందు ఈ గొప్ప పర్వతం చదును భూమి అవ్వడానికి గల కారణాలనూ ధ్యానిద్దాం! మన జీవితాలలో దేవుని ప్రణాళికలను నెరవేర్చడం కోసం ప్రయత్నించేటప్పుడు మనకు తరచుగా గొప్ప అడ్డుబండలు ఎదురవుతాయి. అటువంటి గొప్ప విషమ పరిస్థితుల్లో కూడా, మనం ఆరాధించే మన సర్వశక్తివంతుడైన దేవుడు మన మధ్య ఉండి మనకు సహాయం చేస్తారని ఈ వాక్య భాగం మనకి బోధిస్తోంది. ఆయన తన వాక్యం ద్వారా మనల్ని బలపరుస్తూ, మన ద్వారా తన ప్రణాళికల్ని నెరవేరుస్తారు.

## అస్సలు ఈ జెరుబ్బాబేలు ఎవరు?

జెరుబ్బాబేలు అంటే బబులోనులో పుట్టినవాడు లేక బబులోను విత్తనం అని గ్రీకులో అర్థం. హెబ్రీ భాషలో బబులోనులో విత్తబడినవాడు అని అర్థం. ఏ విధంగా అయితే జెరుబ్బాబేలు యెరుషలేం నుండి బబులోనికి పంపబడి, దైవ ప్రణాళికలను నెరవేర్చాడో, మనం కూడా భారతదేశంలో దేవుని పరిచర్యా సంకల్పాన్ని నెరవేర్చాలి. భారతదేశమంతా "చిలకరింపబడిన" మన పట్ల దేవుని ఉద్దేశం ఏమిటి? జెరుబ్బాబేలు జీవితం ద్వారా, సర్వశక్తివంతుడైన దేవుడే మనకి ప్రణాళికలు అనుగ్రహిస్తారనీ, వాటి నెరవేర్పుకై మనకు సహాయం చేస్తారనీ తెలుసుకోవచ్చు. ఆయనకే సమస్త మహిమ ఘనత ప్రభావములు కలుగును గాక! ప్రణాళికా కర్త: సర్వశక్తివంతుడైన దేవునికి ఆలయాన్ని నిర్మిచటమే జెరుబ్బాబేలు పట్ల దేవుని ప్రణాళిక. దేవుడే ప్రత్యక్షంగా అతనిని ఈ పనిలోనికి నడిపించారు. లేఖనాలలో మనం మూడు ఐక్యరాజ్యాలను చూడగలం. పాత నిబంధన సమయంలో: సౌలు రాజ్యం, దావీదు రాజ్యం, సొలోమోను సామ్రాజ్యం అనే మూడు అవిభాజ్య రాజ్యాలను చూడగలం. సొలోమోను రాజ్య పరిపాలన



తర్వాత, రెహెబాము కాలంలో రాజ్యం రెండుగా విభజించబడింది. 10 గోత్రికులకు సంబంధించిన ఇశ్రాయెల్ రాజ్యం. రెండు దక్షిణ గోత్రాలైన యూదా-బెన్యామీనులకు సంబంధించిన యూదా సామ్రాజ్యం. కాల క్రమమేణా ఈ రెండు రాజ్యాలూ దేవునికి వ్యతిరేకంగా ప్రవర్తించడంతో, ఈ రెండు రాజ్యాలూ శత్రువుల చేత చెరపట్టబడ్డాయి. జెరుబ్బాబేలు తల్లిదండ్రులు కూడా యూదయ నుండి పారశీక రాజ్యానికి చెరగా తీసుకుని పోబడ్డారు. జెరుబ్బాబేలు అక్కడే పుట్టాడు. అతని తల్లిదండ్రులు అతన్ని దైవభక్తితో పెంచి పెద్ద చేశారు, అతను రాజప్రాసాదంలో అధికారి అయ్యాడు. ఇటువంటివాడ్ని దేవుడు యెరుషలేముకు తీసుకువచ్చి, తన మందిరాన్ని నిర్మించడానికై ఎంచుకున్నాడు. మన జీవితాల్లో కూడా మనం వివిధ విషమ పరిస్థితుల్ని ఎదుర్కొంటూ ఉంటాం. ప్రతీ పరిస్థితిలోనూ తన చిత్తాన్ని జరిగించే వారికి దేవుడు తనదైన ప్రణాళికను అనుగ్రహిస్తారని మనం తప్పక నమ్మాలి.

## లక్ష్య కర్త:

ఏ విధంగానైతే జెరుబ్బాబేలు పట్ల దేవుడు గొప్ప ఉద్దేశ్యాలను కలిగి ఉన్నాడో, ఆయన మనలోని ప్రతీ ఒక్కరి పట్లా కొన్ని లక్ష్యాలను కలిగి ఉన్నారు. హగ్గయి 2:3లో "నిన్ను ముద్ర యుంగరముగా ఎంచుకుని ఉన్నాను" అని తెలియజేస్తారు. ఎజ్రా 1:2 లో రాజ్య పరిపాలన సమయంలో, దేవుడు జెర్బాబులు పట్ల ఉన్న తన ఉద్దేశాలను బయలుపరుస్తూ,70 సంవత్సరాలుగా చెరలో ఉన్న ఇశ్రాయేలీయుల్ని చెర నుండి బయట తీసుకుని రావడం మాత్రమే కాక, దేవుని కొరకు ఒక ఆలయాన్ని నిర్మించాలనే తన ప్రణాళికను కూడా నెరవేర్చుకోవడం ప్రారంభించారు. అందుకుగాను దేవుడు, జెరుబ్బాబేలును రాజప్రాసాదంలో గవర్నర్ స్థాయిలో ఉంచి, మందిర నిర్మాణానికి అవసరమైన జ్ఞానంలో అతనికి శిక్షణ ఇచ్చారు.

జెరుబ్బాబేలు, తాను పరదేశంలో ఉన్నప్పటికీ దేవుని కోసం తన అత్యుత్తమ పనితనాన్ని అందజేయాలి అని అనుకుంటున్నాడు. జెరుబ్బాబేలు వలె మనం కూడా దేవుని ప్రణాళికలు, ఆయన ఉద్దేశ్యాల నెరవేర్పు కొరకు, ఎటువంటి పరిస్థితులలో మనం ఉన్నా మనల్ని మనం దేవునికి సమర్పించుకుంటూ, అందుకై శక్తి వంచన లేని ప్రయత్నం చేయాలి. ఈ విధంగా మనం చేసినప్పుడు, దేవుడు మన ద్వారా తన కార్యాల్ని నెరవేర్చుకుంటారు.

## క్రియలకు కర్త:

మనకు ప్రణాళికలు అనుగ్రహించి, ఆ లక్ష్యాలను మనతో పాటు ఉంటూ వాటిని నెరవేర్చే దేవుడు మన దేవుడు. ఇశ్రాయేలీయులు 70 సంవత్సరాలు పాటు బబులోనులో చెరగా ఉన్నారు. అప్పుడు దేవుడు ప్రవక్తకు వాగ్దానం చేసిన విధంగా, పర్షియా రాజైన కోరేషు హృదయాన్ని ప్రేరేపించాడు (ఎజ్రా1:1). ఆ ప్రేరేపణకు అనుగుణంగా కోరేషు ఇశ్రాయేలీయులందర్నీ తమ దేశానికి తిరిగి వెళ్లి, అక్కడ తమ దేవునికై మందిరాన్ని నిర్మించుకోమని ఆజ్ఞాపించడాన్ని మనం ఎజ్రా 1:3-5 లలో చూడగలం. అలాగే, ఎవరైతే పారశీక దేశంలోనే ఉండిపోవడానికి ఇష్టపడ్డారో, వారు వెళ్లే వారికి సహా-యం చేయాలని కూడా ఆజ్ఞాపించాడు. ఇది మన ఎఫ్ఎంపిబి సైదా ధంతిక పదమైన "వెళ్ళు లేక పంపు" కు సరిసమానపరంగా తోస్తుంది. మనం దేవుని పని చేయడానికి వెళ్లాలి లేక వెళ్లే వారి కొరకు ప్రార్థిస్తూ, తగిన సహాయ సహకారాలు అందించాలి. ఇందులో గొప్పగా ఉప్పొంగి, చెప్పుకోడానికి ఏమీ లేదు. ఎందుకంటే, ప్రణాళికలకు కర్త, లక్ష్య కర్త, వాటిని నెరవేర్చువాడు దేవుడు మాత్రమే కాబట్టి.

## మందిర నిర్మాణకుడు:

జెరుబ్బాబేలు బబులోను సామ్రాజ్యంలో మంచి విద్యాధికుడు, నిర్మాణకుడు, రాజప్రాసాదంలో ఉన్నత గవర్నర్ స్థాయిలో ఉన్న వ్యక్తి. అయినప్పటికీ అతను తన జాతి కొరకు,శిథిలావస్థలో ఉన్న మందిరం గురించి భారాన్ని కలిగి ఉన్నాడు. రాజాశ్రయంలో అత్యున్నతమైన స్థానాన్ని అతనికి ఇవ్వచూపినా దానిని ఆశించక దేవుని ప్రణాళిక ప్రకారం దేవుని మందిరాన్ని పునఃనిర్మించాలి అని లోతుగా కోరుకున్నాడు. తమ

సుఖసౌఖ్యాలను దేవుని ఉద్దేశాలను నెరవేర్చేందుకు వదిలివేసుకోవడానికి సిద్ధపడే జెరుబ్బాబేలు వంటి వ్యక్తుల అవసరత నేటి ప్రపంచంలో ఎంతైనా ఉంది. దైవ రాజ్య నిర్మాణంలో పనిచేయడానికి తమ పిల్లలు భారతదేశంలోని ప్రతి మూలమూలకూ వెళ్లేందుకు తల్లిదండ్రులు సైతం వారిని ప్రోత్సహించాలి. దేవుని మందిరం నిర్మాణానికి అవసరమైన ప్రతీ వనరును సమకూర్చడం కోసం తన పలుకుబడిని, ప్రయాసను అతను వినియోగించాడు. అతని పట్టుదల దైవభక్తి మనకు ఎంతైనా ఉదాహరణగా నిలుస్తాయి.

## దేవుని వాక్యంలో నిలిచి ఉండుట:

జెరుబ్బాబేలు, రాజభవన సుఖసౌఖ్యాలను వదిలి వేసుకోవడానికి ముఖ్య కారణం అతను దైవ వాక్యంలో లోతుగా నిలిచి ఉండటమే ముఖ్య కారణం. అతను రాజప్రాసాదంలో ఉంటున్నప్పటికీ దేవుని మందిరం గురించిన భారం అతనిలో ఉంది. దేవుని మందిరం నిర్మాణం కోసం దేవుడిచే ఎంచుకోబడినప్పటికే, సొలోమోను నిర్మించిన పాత మందిరానికి సంబంధించిన ప్రతీ నిర్మాణ జ్ఞానాన్నీ అతను పొందాడు. అతని తల్లిదండ్రులు ద్వితీ 6:4-7 ప్రకారం అతనికి దేవుని వాక్యం గురించి సమస్త విషయాలను వివరించి పెంచి పెద్ద చేసి ఉంటారు. మనం కూడా మన పిల్లల్ని ఈవిధంగానే దైవ మార్గాల్లో పెంచి పెద్దవారి ని చేయాలి. హగ్గయి 1:12 ప్రకారం జెరుబ్బాబేలు, అతనితో ఉన్నవారు, ప్రవక్తలందరూ దేవుని వాక్యానికి విధేయత చూపారని మనం చూడవచ్చు. తన మాటలు వింటూ, ఆ ప్రకారం తన చిత్తాన్ని జరిగించే వారి ద్వారా దేవుడు పనిచేయడానికి ఆసక్తి చూపుతారు. తన అనుభవం, తనకున్న అనుభవం మెళకువలపై ఆధారపడటానికి అతను ఇష్టపడలేదు. అయితే అతను దేవునిపై సమూలంగా ఆధారపడుతూ వచ్చాడు. మందిర నిర్మాణం కోసం సహాయం చేస్తామని ముందుకు వచ్చిన తమ శత్రువుల సహాయాన్ని తీసుకోవడానికి అతను ఏమాత్రం ఇష్టపడలేదు. ఎందుకంటే, అతను దీవించి ఎన్నుకోబడిన దేవుని బిడ్డల ద్వారానే ఈ పని జరిగించాలనుకున్నాడు (జెకర్య 4:1-3).

శత్రుక్రియల కారణంగా మందిర నిర్మాణం 2 సంవత్సరాలు పాటు ఆగిపోయినప్పటికీ, జెరుబ్బాబేలు స్థిర హృదయుడై ఉన్నాడు. జెకర్యా 4:7 ని మనం చదివినప్పుడు- "గొప్ప పర్వతమా, జెరుబ్బాబేలును అడ్డగించుటకు నువ్వు ఏమాత్రం దానవు. నీవు చదును యగుదువు" అని మనం చదవగలం. దేవుని ప్రణాళికల ప్రకారం జీవించడానికి మనం ప్రయత్నిస్తున్నప్పుడు, మనకున్న అడ్డుబండల్ని తొలగించడంలో దేవుడు మనకు తప్పక సహాయం చేస్తారు.

## పని పూర్తి చేయండి:

దేవుడు తనకు ఇచ్చిన పనిని పూర్తి చేయాలనే నిబద్ధతని జెరుబ్బాబేలు కలిగి ఉన్నాడు. జెకర్యా 4:7- "జెరుబ్బాబేలు చిట్టచివరి పైరాయి తీసుకుని పెట్టించును" అని తెలి-యజేస్తూ అతని పని సంపూర్తినీ తెలియజేస్తుంది. జెకర్యా 4:9లో ఈ మందిరపు పునాది జెరుబ్బాబేలు చేతులు వేశాయనీ, ఆ చేతులే ఆ పని ముగిస్తాయని కూడా తెలియజేస్తుంది. దేవుడు ఇచ్చిన పనిని ఎంతో విశ్వాసంతో జెరుబ్బాబేలు పూర్తి చేశాడు. కాబట్టే మత్తయి 1:13 లో ఉన్న యేసు వంశావళిలో అతని పేరు కూడా ఉండటాన్ని మనం గమనించవచ్చు.

జెరుబ్బాబేలు నిర్మించిన ఈ మందిరం తర్వాత కాలంలో పడద్రోయపడినప్పటికీ, నేటి ఇశ్రాయేలు ప్రజలు దాన్ని పునఃనిర్మించడానికి యుద్ధం చేస్తూ ఉన్నారు. 1 కొరింథీ 3:16 లో, "మనం దేవునికి ఆలయమై ఉన్నామని, దేవుడు మనలో నివసిస్తున్నారనీ మనం చూడగలం. క్రైస్తవులం, మిషనరీలమైన మనం యేసుక్రీస్తు గురించి తెలియనివారందరికీ సువార్త అందించి, వారి ఆత్మల ను రక్షించి వారిలో దేవుడు నివసించేలా చేయడానికే పిలవబడ్డాం. ఏవిధంగా జెరుబ్బాబేలు దేవుని పనిని పూర్తి చేయడానికి తననుతాను సమర్పించుకున్నాడో మనం కూడా అటువంటి సమర్పణని కలిగి ఉండాలి. దేవుడు ఆవిధంగా ఉండుటకు మనకు సహాయం చేయును గాక. ఆమెన్

– సెంథిల్ మురుగన్ ఏ
Communication Department
- (Audio Video Section)



# ఎఫ్ఎంపిబి వైజాగ్ కార్నివాల్ 2024

## సంతోష - సహవాసాల దినోత్సవం




2024 సెప్టెంబర్ 7వ తారీఖున విశాఖపట్నంలోని ద పోర్ట్ ఇండోర్ స్టేడియంలో ఎఫ్ఎంపిబి కార్నివాల్ 2024 కార్యక్రమాలతో కోలాహలంగా మారిపోయింది. రమణీయమైన ప్రకృతి ఒడిలో విశాలమైన వేదిక, సంతోష-ఆనందాలు, నృత్యాలు- గీతాలు, సాక్ష్యాలు, మాల్టో పిల్లల కేరింతలు, ఆహార పదార్థాల ఘుమఘుమలతో ఈ ప్రాంతమంతా ఎంతో కోలాహలంగా మారిపోయింది. ఈ అద్భుతమైన, ఘనమైన కార్యక్రమాన్ని మంచి ఆహ్లాదకరమైన వాతావరణం, రాకపోకల్లో భద్రత, వేలాదిమంది ఆహుతుల రాకలతో ఆశీర్వదించిన దేవునికే మహిమ ఘనత ప్రభావాలు ఆపాదిస్తున్నాం. అన్నిటికి మించి "మాల్టో పిల్లల కోసం" విచ్చేసిన ఆహుతులను గురించి కూడా ఏమీ చెప్పకుండా ఉండలేం. అనేక విధాలుగా ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కృషి చేసిన వారందరికీ వందనాలు, దేవుడు వారిని బహుగా దీవించి ఆశీర్వదించును గాక! ఈ కార్యక్రమం విజయవంతంగా అవ్వడాన్ని బట్టి దేవునికి స్తోత్రములు!

ఈ కార్నివాల్, ప్రార్థన రిబ్బన్ కట్టింగ్‌తో అధికారికంగా ప్రారంభించబడింది. వేదిక లోపల 85 కు పైగా వివిధ రకాల స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. పుస్తకాలు, దుస్తులు, మొక్కలు, ఆటపాటలకు సంబంధించిన అనేక అంశాలు, నోరూరించే ఆహారపదార్థాలు, అప్పటికప్పుడు తయారు చేసిన వివిధ రకాల తినుబండారాలు, పానీయాలు, మందులు, పంటి వైద్యానికి సంబంధించిన స్టాళ్లు నిర్వహించబడ్డాయి. ఏర్పాటు చేయబడిన స్టేజి పై సంగీతం, కొరియోగ్రఫీ, లైవ్ ఆక్షన్, ఎఫ్ఎంపిబి మిషనరీల ప్రభావవంతమైన ప్రదర్శనలు- సాక్ష్యాలు, ఆర్‌సిపిఎస్‌సి- రాజమహల్ క్రిస్టియన్ ప్రైమరీ స్టడీస్ సెంటర్ వంటి వివిధ 19 రకాల పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న మాల్టో చిన్నారుల సాక్ష్యాలు వంటి వాటితో వేదిక ఒక అలలా మారిపోయింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వివిధ - పాస్టర్లు, సంఘం సభ్యులు, చిన్నలు - వృద్ధులు, కుటుంబీకులు అందరూ విచ్చేశారు. ఈ కార్నివాల్ మన విశ్వాసుల మధ్య సహవాసాన్ని పెంపొందింప చేసుకోవడానికి, సమాజాన్ని వృద్ధి చేయుడానికి,




జార్ఖండ్ రాష్ట్ర రాజ్ మహల్ కొండల్లో నివసించే మాల్టో చిన్నారుల అభివృద్ధి కొరకు మరిన్ని ప్రణాళికలు రచించడానికీ, వారి గురించిన అనేక విషయాలు పంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడింది.

ఇక ఆ రోజు ముగింపుకు వస్తూ ఉండటంతో, ఈ ఎఫ్ఎంబిబి కార్నివాల్ విచ్చేసిన ఆహూతులు అందరి పై సుదీర్ఘ కాల జ్ఞాపకాలను ముద్రించింది. దేవుని ప్రేమకు సంబంధించిన సాక్ష్యాలు, సంఘం యొక్క శక్తి, సంఘానికి - సమాజానికి వెనక్కు ఇచ్చే విషయ ప్రాముఖ్యత, ఒక ఉద్దేశ్యం కొరకు కలిసికట్టుగా ముందుకు వచ్చి, ఇవ్వడంలో ఉండే సంతోషాలను ఈ కార్నివాల్ అందరికీ తెలియజేసింది. ఇందును బట్టి దేవునికే మహిమ, ఘనత ప్రభావాలు కలుగును గాక!

మత్తయి 25:40 - "అందుకు రాజు మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును".

**- శ్రీమతి. శాంతి రమ్యరాజు**
FMPB, Visakhapatnam

# మిషనరీ ప్రతిష్ఠాపన



దేవుని మహా కృపను బట్టి, న్యూఢిల్లీలో ఉన్న లివింగ్ ఫెయిత్ బాప్టిస్టు చర్చి నందు 2024 సెప్టెంబర్ 8వ తారీఖున మన ఎఫ్ఎంపిబి మిషనరీలను ఇద్దరిని దైవ మహిమార్థం ప్రతిష్ఠించడం జరిగింది, అందుకు దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం. మన ఈ ఇద్దరు ఎఫ్ఎంపిబి మిషనరీలకు దాతృత్వం వహిస్తూ, వారికై ప్రార్థన మరియు ఇతర సహాయసహకారాలు ఇవ్వటానికి ముందుకు వచ్చిన ఈ సంఘాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాం. ఈ కార్యక్రమంలో, మన మిషనరీలు తమ పరిచర్యా అనుభవాలను పంచుకుంటూ, దైవ వాక్యాన్ని అందించారు. ఈ ప్రతిష్ఠాపనా కార్యక్రమానికి న్యూఢిల్లీ లివింగ్ ఫెయిత్ బాప్టిస్టు చర్చి పాస్టర్ గారైన రెవ. లాల్ అప్పు పుయ్ గారు అధ్యక్షత వహించి, తమ ఆశీర్వాదాలను అందజేశారు.

**- రెవ ఎంక్తో చోపి,** మొబిలైజేషన్ కార్యదర్శి, ఈశాన్య ఢిల్లీ

# పల్లీ దబార్ సంఘ చరిత్ర

రచయిత:
శ్రీమతి డి ఆగ్నెస్ ఎడ్వర్డ్



### సాధారణ వివరాలు:

పల్లీ దబార్ గ్రామం హర్యాన రాష్ట్ర హిస్సార్ ప్రాంత శిరసా జిల్లాలో ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ గ్రామంలో 840 కుటుంబాలు నివసిస్తున్నాయి, వీరి అక్షరాస్యత శాతం 73.7%. ఈ గ్రామం, ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ పరిపాలనలో ఉంటుంది.

### ప్రారంభ పరిచర్య:

హర్యాన రాష్ట్రంలో ఎఫ్ఎంపిబి కి ఏర్పడిన మొట్టమొదటి మిషను ఫీల్డ్ శిర్సా యే. అక్కడికి 1974లో శ్రీ జేమ్స్ కైసర్ గారు శ్రీ వి. అంథోని గార్లు వెళ్లి పరిచర్య ప్రారంభించారు. శ్రీ ఆంథోనీ గారి బదిలీ తర్వాత , 1977 ఏప్రిల్ నెలలో శ్రీ ఎస్. రాజేంద్రన్ గారు ఇక్కడకు రావడం జరిగింది. అప్పటికే, శ్రీ కైసర్ గారు, శ్రీ రాజేంద్ర గార్లకు ఫతేహాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పంజాబీ క్రైస్తవ నర్స్ ప్రకాష్ చందు గారితో పరిచయం అవ్వడంతో, 1979లో ఫతేహాబాద్‌లో మన పరిచర్య ప్రారంభమైంది. 1983 నాటికి శ్రీ జాయ్ కుట్టి గారు, వారి భార్య రోషమ్మ గార్లను ఫతేహాబాద్ మిషను ఫీల్డ్ పరిచర్యకు పథనిర్దేశక మిషనరీలుగా నియమించటంతో ఫతేహాబాద్ పరిచర్య అధికారికంగా ప్రారంభమైంది.

### మిషన్ ఎదుగుదలలో ముఖ్యమైన ఘట్టాలు:

1997 సెప్టెంబర్ నెలలో శ్రీ జాన్ బాలాసింగ్ గారు, శ్రీ సాల్మన్ షణ్ముగం గార్లు పల్లీ దబార్ గ్రామస్తులైన సుర్జీత్ గారి కుటుంబంతో పరిచయం ఏర్పరుచుకున్నారు. ధరియాపూర్ సంఘ విశ్వాసి ద్వారా సుర్జీత్ గారి 8 సంవత్సరాల బాలికకు దురాత్మ బారి నుండి విడుదలకై ప్రార్థించారు. ఆ విధంగా విడుదల పొందిన సుర్జీత్ గారి కుటుంబం ఆ స్వస్థతకు సాక్షులుగా నిలుస్తూ యేసుక్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించి వారి ఇంటిలోని విగ్రహాలన్నిటినీ తీసి బయట పారేశారు. కుటుంబం అంతా బాప్తిస్మలు తీసుకున్నారు. ఈ అద్భుతాన్ని చూసిన శ్రీ ఆత్మారాం గారి కుటుంబం కూడా యేసుక్రీస్తుని అంగీకరించి 1997 అక్టోబర్ 19 వ తారీఖున బాప్తిస్మాలు తీసుకుంది. మన మిషనరీ షీలా షణ్ముగం గారు స్థానిక సువార్తికురాలు శ్రీమతి కమలేష్ గారితో కలిసి పరిచర్య చేస్తూ బగువాలీలో నివసించే శ్రీమతి కుట్టి గారికి సువార్త అందించారు. బగువాలీలో ఒక ప్రార్థనా కూడిక కూడా నిర్వహించారు. సాల్మన్ షణ్ముగం గారు చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలలో ఫిల్మ్ పరిచర్య మరియు వ్యక్తిగత పరిచర్య ద్వారా సువార్త అందించడంతో చుట్టుపక్కల గ్రామాలలో అద్భుతాలు, స్వస్థతలు జరిగాయి తద్వారా పరిచర్య విస్తరించింది.

**శ్రీదేవి లాల్ గారి సాక్ష్యం:**

దేవిలాల్ అనే నేను పత్లీ దబార్ గ్రామస్తుణ్ణి. నేను గతంలో విగ్రహారాధికుడిగా ఉండేవాడిని. నా కుటుంబం అంతా కడు దీన పరిస్థితులలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ ఉండేవాళ్ళం. వ్యవసాయం కూడా ఏ మాత్రం గిట్టుబాటు అయ్యేది కాదు. ఆ సమయంలో శ్రీమతి షీలా షణ్ముగం గారు, శ్రీమతి కమలేష్ గార్లు మా ప్రాంతానికి వచ్చి మాకు సువార్త అందించారు. మా కుటుంబం యేసుక్రీస్తు వైపు తిరిగింది. వారి ప్రార్థన ద్వారా నిద్రలేని దురాత్మతో బాధపడుతున్న మా కుమారునికి స్వస్థత కలిగింది. దానితో నేను కూడా యేసుక్రీస్తును అంగీకరించాను. 2000 మార్చి 13న మా కుటుంబం అంతా బాప్తిస్మాలు పొందింది. గత 25 సంవత్సరాలుగా మేము యేసులో నిలిచి ఉంటూ సువార్త పరిచర్యను కొనసాగిస్తున్నాం. ఆ తర్వాత మా గ్రామంలో ఆరాధన కూడా ప్రారంభమైంది.

**ఆరాధనా సేవలు, నిర్మాణాలు:**

పత్లీ దబార్ లో బాప్తిస్మాలు తీసుకున్న మొదటి విశ్వాసులు దర్శన్పూర్ సంఘ ఆరాధనకు హాజరవుతూ ఉండేవారు. అయితే 1998లో శ్రీ నాజరిన్ గారి ఇంటి వద్ద స్థానికంగా ఆరాధనలు ప్రారంభమయ్యాయి. 2012 డిసెంబరులో చర్చి నిర్మాణం కోసం ఒక స్థలాన్ని కొనడం జరిగింది. 2016 లో చర్చి నిర్మాణం పూర్తయ్యే వరకూ నాజరిన్ గారి ఇంటి వద్దే ఆరాధనలు కొనసాగాయి.

విశ్వాసం, స్వస్థతల గురించిన సాక్ష్యాలు: నా భర్త టిబి తో బాధపడుతూ ఉండేవాడు, నాకు క్యాన్సర్ వ్యాధి సోకింది. క్రైస్తవురాలైన మా వదిన గారు నన్ను ఆరాధనలకు తీసుకువెళ్తూ ఉండేది. అక్కడ నేను బాప్తిస్మం పొందాను. అక్కడి వారి ప్రార్థనలతో దేవుడు నన్ను స్వస్థపరిచారు. దానితో మేము బంధువులందరి కీ సువార్తను ప్రకటించాం, ఇప్పుడు వాళ్ళందరు కూడా విశ్వాసులయ్యారు.

శ్రీ భూప్ సింగ్ గారు కన్వర్ పురా గ్రామ వాస్తవ్యులమైన మేం గత 24 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక అణచివేతలకు గురువుతూ ఉండేవారం. మా కుటుంబంలో ఎల్లప్పుడూ అనారోగ్యాలు ఉండేవి. మా సంపాదనంతా డాక్టర్లకే వెచ్చించే వాళ్ళం. ఆ సమయంలో మా మేనల్లుడైన శ్రీ దేవిలాల్ గారు మాకు సువార్త అందజేసి మా కొరకు ప్రార్థించారు.  దేవుడు మాకు సంపూర్ణ విడుదలను కలుగజేశారు. దానితో మేము యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచాం, 2016 డిసెంబర్ 20వ తాలీఖున బాప్తిస్మాలు పొందాం. ప్రార్థన ద్వారా దేవుడు అనేక అద్భుతాలను చేశారు, తద్వారా ఎంతోమంది యేసుక్రీస్తు విశ్వాసంలోనికి నడిచారు.

**చర్చి నిర్మాణం కోసం స్థలం కొనుగోలు:**

2011 డిసెంబర్ 8వ తాలీఖున 6,30,000 /-రూపాయలు తో 4083.75 చదరపు గజాల స్థలాన్ని కొనడం జరిగి ంది. ఆ సమయంలో ఇక్కడ శ్రీ ఆలియాకిం జెనా గారు మిషనరీగా పనిచేస్తూ,నిర్మాణ పనులన్నీ చూసుకుంటూ ఉండేవారు. ఆ సమయంలో హర్యాన ప్రాంతీయ కార్యదర్శిగా శ్రీ రాజా ఎడ్విన్ మోజెస్ గారు వ్యవహరి స్తూ ఉండేవారు.

**సంఘ సభ్యులు:**

పత్లీ దబార్ సంఘానికి బహువాలి, కుసుంబి గ్రామానికి చెందిన విశ్వాసులు హాజరౌతారు. వీరందరూ వాల్మీకి జాట్ మజ్బి టుడు రాజపుత్ ప్రజా సమూహాలకు చెందినవారు.

**చర్చి నిర్మాణానికి అవరోధాలు:**

2012 జూలై 11 వ తాలీఖున పత్లీ దబార్ చర్చి నిర్మాణం ప్రారంభమైంది. అయితే చర్చి నిర్మాణానికి స్థానికులు ఎన్నో అవరోధాలు కలిగించారు. చర్చి నిర్మాణ స్థలానికి 150 మంది మూకుమ్మడిగా వచ్చి అక్కడ నిర్మాణంలో ఉన్న పిల్లర్లను ధ్వంసం చేశారు, అక్కడి నిర్మాణ

సామాగ్రినీ దోచుకెళ్లారు. అక్కడ ఉన్న క్రైస్తవులపై బల వంతపు మతమార్పిడిలు అనే తప్పుడు అభియోగాల ను వేశారు. దేవుని కృపతో శిర్సా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకోవడంతో ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. ఎన్నో అవరోధాలు జరిగినప్పటికీ స్థానికులు ప్రార్థనలో, క్రీస్తు విశ్వాసంలోను స్థిరంగా నిలబడ్డారు.ఆ తర్వాత గ్రామ పెద్దయైన శ్రీ హనుమాన్ సింగ్ గారు ఒక్కడే అవరోధకడిగా మిగిలిపోయాడు. 2 సంవత్సరాల తర్వాత చర్చి నిర్మాణం ఎంతో ప్రశాంతంగా పూర్తయింది. 2016 నవంబర్‌లో పూర్తయిన ఈ చర్చి పేరు ప్రభు ఈశు మసీహ్ సత్సంగ్ భవన్. చర్చి నిర్మాణం తర్వాత తాను చేసిన పనులను బట్టి అప్పటి మాజీ గ్రామ పెద్ద హనుమాన్ సింగ్ గారు క్షమాపణలు కోరారు. 2016 నవంబర్ 27వ తారీఖున దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. ఈ కార్యక్రమానికి మన మిషనరీ శ్రీ విజయ కుమార్ గారు చెన్నైలోని సైదాపేటకు చెందిన ప్రార్థన బృంద నాయకులైన శ్రీ ఇమ్మానియేల్, శ్రీ స్టీఫెన్ గారు హాజరయ్యారు.

### చర్చి కార్యక్రమాలు:

చర్చి నిర్మాణం కోసం 8 మంది సభ్యులు కార్యనిర్వాహక బృందంగా ఏర్పడ్డారు. ప్రతి నెలా 2వ ఆదివారం బల్ల ఇవ్వబడుతుంది. ప్రతీ బుధవారం ప్రత్యేక ప్రార్థనా కూడికలు నిర్వహించబడతాయి. చుట్టుపక్కల గ్రామాల వారికి, సంఘ పెద్ద దేవిలాల్ గారు, ఇతర కార్యనిర్వాహ బృందం వారు సువార్త అందిస్తారు, తద్వారా ఇప్పటికే కుసుంబి, కన్వర్పూర్ గ్రామాలలో 2 ఆరాధన బృందాలు ఏర్పడ్డాయి. ఈ సంఘం స్వయం ప్రతిపత్తిని సాధించి, బలమైన సంఘం అగుటకై ప్రార్థించగలరు. ఈ సంఘాలన్నీ పుష్పించి, ఫలించి దేవుని మహిమార్థమైన ఫలాలు ఫలించగలుగుటకై ప్రార్థించగలరు.


## FINANCE DEPARTMENT




FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## BARCODE

facilities to send your offertory

Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.

# మిషనరీ జీవిత చరిత్ర

సహో. జార్జ్ ఐజక్ గారు కేరళ రాష్ట్రంలోని టీ తోటలకు ప్రసిద్ధి గాంచిన ఇడుక్కి జిల్లాలోని బొనామీ టీ ఎస్టేట్‌లో ఒక హైందవ దంపతులకు 1951 మార్చి 21 వ తారీఖున పెద్ద కుమారునిగా జన్మించారు. వీరి తల్లి గారైన మీనాక్షి గారు గృహిణి. అయితే ఆమె దురాత్మ బారిన పడటంతో ఆ కుటుంబమంతా పెద్ద ఇబ్బందుల్లో పడింది. ఆ ఇబ్బంది నుండి బయటపడటానికి ఆ కుటుంబం చేసిన ప్రయత్నాలేవి సఫలం కాలేదు. ఆ సమయంలో ఆ కుటుంబం యేసుక్రీస్తు గురించీ, ఆయన ఇచ్చే విడుదల గురించీ తెలుసుకుంది. ఆ కుటుంబం క్రీస్తుపై ఉంచిన విశ్వాసం, వారి నిరంతర ప్రార్థనల ద్వారా మీనాక్షి గారికి దురాత్మ బారి నుండి విడుదల కలిగింది, ఆమె తన సాదాసీదా జీవితానికి వచ్చేశారు. ఈ విడుదల వారికి క్రీస్తు పై ఉన్న నమ్మకాన్ని మరింతగా పెంచింది. ఇంతలో వారి పెద్ద కుమారుడైన జార్జి ఐజాక్ తన పాఠశాల విద్యను పూర్తి చేసుకోవడం జరిగింది.

### రక్షణ అనుభవం

ఐజాక్ తల్లి గారి జీవితంలో జరిగిన విడుదలను బట్టి, ఆ కుటుంబమంతా క్రీస్తునే దేవుడిగా ఆశ్రయించింది, కుటుంబమంతా క్రమం తప్పకుండా చర్చికి వెళ్లడం ప్రారంభించారు. ఒకసారి ఐజక్ తన సంఘం వారు నిర్వహించిన ప్రార్థనా కూడికకు వెళ్లడం జరిగింది. అక్కడ దేవుడు అతనితో 2 కొరింథీ 5:17 ద్వారా మాట్లాడటంతో, అతను తనలోని పాపాలను ఒప్పుకుని యేసుక్రీస్తుని తన రక్షకునిగా



సహో. జార్జ్ ఐజక్

అంగీకరించాడు. ప్రకటన 3:20 లో తెలియజేయబడినట్లు నూతన సృష్టి అయ్యాడు.

### పరిచర్యకై పిలుపు

ఐజక్ క్రమం తప్పకుండా, పద్ధతిగా దైవ వాక్యాన్ని ధ్యానిస్తూ ఆధ్యాత్మికంగా ఎదిగాడు. ఆ సమయంలో వారి చర్చి వారు నిర్వహించిన ఒక ప్రార్థనా కూడికకు హాజరవ్వగా, అక్కడ వాక్యోపదేశం అందిస్తున్న దైవ వర్తమానికుడు ఐజాక్ ను పేరు పెట్టి పిలిచి, అతను దేవుని సేవకై ఎన్నుకోబడ్డాడు అని ప్రకటించాడు. వాక్య ధ్యానం ద్వారా ఐజక్ తన పిలుపును ధృడపరచుకున్నాడు. ఆ సమయంలో అతనికి క్యాంపస్ క్రూసేడ్ ఫర్ క్రైస్ట్ వారి పరిచర్యలో పాల్గొనే అవకాశం లభించింది. ఆ మిషన్ వారు అతనికి ఎంతో చక్కని తర్ఫీదు ఇవ్వడంతో అతను తన ప్రాంతంలో ఎంతో ప్రభావవంత పరిచర్య చేయటం మొదలు పెట్టాడు. ఆ తర్వాత జార్జికి ఎఫ్.ఎం.పి.బి గురించి, ఉత్తర భారత దేశంలో

నశించిపోతున్న ఆత్మల పట్ల వారు చేస్తున్న పరిచర్య గురించీ తెలిసింది. దేవుని ప్రేరణతోనూ, ఎఫ్ఎంపిబి కి అవసరమైన ఎంపిక విధానాల ద్వారానూ అతను ఎఫ్ఎంపిబిలో చేరాడు. ఎఫ్ఎంపిబి వారు అతనిని డానిష్‌పెట్‌లో ఉన్న బేతేలు బైబిల్ ఇన్‌స్టిట్యూట్లో ఒక సంవత్సరం శిక్షణకై పంపించారు. శిక్షణానంతరం, అతడిని ఉత్తర భారత దేశ పరిచర్యకై పంపడం జరిగింది.

## వివాహ జీవితం

జార్జ్ ఐజక్ గారు 1981 సెప్టెంబర్ 14వ తారీఖున ఈరోడ్ జిల్లా, వెళ్ళై కోయిల్‌కి చెందిన సహోదరి జయమేరీ గారిని వివాహం చేసుకున్నారు దేవుడు ఈ దంపతులను 4గురు సంతానంతో ఆశీర్వదించారు. వీరి పెద్ద కుమారుడైన జమీన్ క్రిస్టఫర్ రాజా గారు వివాహం చేసుకొని అమెరికాలో స్థిరపడ్డారు, వీరు ఇంజనీరింగ్ టెక్నాలజీ గ్రాడ్యుయేట్ గా పని చేస్తూ ఉన్నారు. వీరి కుమార్తె జెలీన్ క్రిస్టియన్ వివాహం చేసుకొని మద్రాసులో స్థిరపడ్డారు. వీరి మరో కుమారుడైన చేసిన జేసన్ పాల్ చెన్నైలో పనిచేస్తూ ఉండగా, మరొక కుమారుడైన జస్టిన్ పాల్ వివాహం చేసుకుని చెన్నైలోనే స్థిరపడ్డారు.

## సంఘాల్ని నాటే పరిచర్య

జార్జి గారు 1979 నుండి ఎఫ్ఎంపిబి ద్వారా సంఘాల్ని నాటే పరిచర్యలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు. వీరు ఉత్తరప్రదేశ్‌లోని శివాయ్, బస్తి, సీతామరి వంటి ప్రాంతాల్లో ఎంతో పరిచర్య చేశారు. 1980 లో, కల్పి, గోండా మిషన్ ఫీల్డులలో పరిచర్య చేశారు. 1981లో ఆయన తన పరిచర్యా కేంద్రాన్ని మధ్యప్రదేశ్‌లోని దత్తియా, ద డాన్ ఆఫ్ మహారాష్ట్ర ప్రాంతానికి మార్చుకున్నారు. అక్కడ క్రైస్తవ జనాభా కేవలం 0.29 శాతం మాత్రమే ఉంటుంది. పైగా వీరందరూ పట్టణ ప్రాంతాల్లో మాత్రమే నివసించేవారు. అక్కడి సమీప జిల్లాల్లో ఎక్కడా ఒక్క చర్చి కూడా ఉండేది కాదు. 1985 తర్వాత ఆయన బందీర్ మిషన్ ఫీల్డు పరిచర్యను స్వీకరించి అక్కడ ఒక చర్చిని నిర్మించారు. 1996లో ఆయన శివాయ్ చిల్డ్రన్ హోమ్ పరిచర్యా బాధ్యతలు స్వీకరించారు మరియు పురుషుల శిక్షణా కేంద్ర బాధ్యతలు కూడా స్వీకరించారు.

## మొబిలైజేషన్ పరిచర్య

1998 తర్వాత ఆయన అలహాబాద్ మొబలైజేషన్ పరిచర్యా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన అలహాబాద్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న చర్చిలను దర్శిస్తూ అక్కడ ఎఫ్ఎంపిబి పరిచర్యను, వారి దర్శనాన్ని అందరికీ తెలియజేస్తూ, ఎఫ్ఎంపిబి కొరకు కొత్త ప్రార్థన బృందాలను ఏర్పాటు చేస్తూ, ఎఫ్ఎంపిబి కొరకు క్రొత్త సభ్యులను చేరుస్తూ ఎంతో పరిచర్య చేశారు.

## చివరి దినాలు

జార్జి గారు ఎంతో కాలంగా షుగరు వ్యాధితో బాధపడుతూ ఉండేవారు. 2001 డిసెంబర్ నెలలో కూడా ఆయన మన మిషనరీల కొరకు కానుకలు స్వీకరిస్తూ, క్యారల్స్ పాడుతూ తన పరిచర్యను కొనసాగిస్తూ ఉన్నారు. 2001 డిసెంబర్ చివరి రోజున కూడా ఆయన ఎంతో చురుకుగా ఈ పరిచర్యలో పాల్గొంటూ ఉండగా, ఆయనకు ఆకస్మాత్తుగా తీవ్రమైన అనారోగ్యం సోకింది. షుగరు, బిపితో బాధపడుతున్న ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. దానితో ఆయన అదే రోజున 31 డిసెంబర్ 2001 తారీఖున ప్రభువు పిలుపు అందుకున్నారు. 23 సంవత్సరాల పాటు ఎంతో నిబద్ధతతో ప్రభువు పరిచర్య చేసిన జార్జి గారిని బట్టి దేవుని స్తుతిద్దాం. ఆయన విడిచి వెళ్లిన ఆయన కుటుంబం కొరకు ప్రార్థిద్దాం.

– రెవ.ఇ.రాజన్

# పథ నిర్దేశకులు



## అలెగ్జాండర్ మర్డోక్ మెక్ కే

(October 13, 1849 - February 8, 1890)

అలెగ్జాండర్ మర్డోక్ మెక్ కే గారు 1849 అక్టోబర్ 13 వ తారీఖున స్కాట్లాండ్ దేశ రైనే లో జన్మించారు. చిన్ననాడే అతను క్రీస్తుకు తన హృదయాన్ని సమర్పించి, ఎంతో స్వచ్ఛమైన హృదయంతో ప్రభువును సేవించాలనే ఆలోచనలు కలిగి ఉండేవాడు. అతను, తన తండ్రి గారి బైబిల్ బోధనలు పట్ల మరియు తన తల్లి గారు తెలియజేసే విలియం కేరి, హెన్రీ మార్టిన్, డేవిడ్ లివింగ్స్టన్ గార్ల జీవిత చరిత్ర పట్ల ఎంతో ఆసక్తి కలిగి వాటి ప్రభావంతో లోతైన ఆత్మీయ జీవితాన్ని కలిగి ఉండేవాడు. శాస్త్ర సాంకేతిక పట్ల ఎంతో ఆసక్తి కలిగిన అలెగ్జాండర్ గార, తన తండ్రి గారి కార్మాగార నిర్మాణ పనులలో చురుకుగా పాల్గొనేవారు. 13 ఏళ్లకే అతను నిర్మాణ సాంకేతిక విద్యను అభ్యసించాడు, ఆ తర్వాత ఉన్నత చదువులకై జర్మనీకి కూడా వెళ్ళాడు.
డేవిడ్ లివింగ్స్టన్ గారి జీవిత చరిత్రను చదివిన తర్వాత అలెగ్జాండర్ –"లివింగ్స్టన్ అనే స్కాట్లాండ్ క్రైస్తవుడు దేవుని ఎంతగానో ప్రేమించాడు, తన పొరుగును ఉన్న ఆఫ్రికా దేశాన్ని కూడా అంతే ప్రేమించగలిగాడు – నీవు కూడా అలాగే చేయాలి, అలాగే వెళ్ళాలి" అని తన డైరీలో రాసుకున్నాడు

### ఆఫ్రికాకు పిలుపు

ఎంతో బడుగు దేశమైనా ఆఫ్రికా వృద్ధిలో ఇంజనీరైన తన పాత్ర ఏమిటి? అని అతను తరచుగా ప్రశ్నించుకుంటూ ఉండేవాడు. 1875 డిసెంబర్ 12 తారీఖున స్థానిక వార్తా పత్రికలో డేవిడ్ లివింగ్స్టన్ గారి కోసం వెతుకుతూ వెళ్లిన హెన్రీ. ఎం.స్టాన్లీ గారి సమీక్షను మెక్ కే చదవడం జరిగింది. ఆ సమీక్షా లేఖలో, తెల్ల జాతి వారి దేవుడి గురించి తెల యసుకోవాలనుకుంటున్న ఉగాండా రాజు గురించి వ్రా- యబడింది, మరియు " రోగాల్ని త్వరగా స్వస్థపరచగల, ఇళ్లను త్వరగా నిర్మించగల వ్యక్తి ఆఫ్రికాను రక్షించగలడు" అని స్టాన్లీ గారు వ్రాశారు. దీన్ని దైవ పిలుపుగా భావించిన మెకె కే గారు, వెంటనే తాను ఉగాండా దేశానికి వెళ్లాల నుకుంటున్నాను అంటూ తన కోరికను చర్చ్ మిషనరీ సొసైటీ వారికి తన ఉత్తరం ద్వారా తెలియజేశాడు. 1876 ఏప్రిల్ 27వ తారీఖున, అలెగ్జాండర్ మరొక ఏడుగురు యవ్వన మిషనరీలతో కలిసి యుగాండాకు తమ నౌకా యానాన్ని ప్రారంభించారు.

### పరిచర్యకు దారి

ఉత్తర ఆఫ్రికాకు చేరుకునేటప్పటికి మెక్ కే గారికి తీవ్రమైన జ్వరం సోకడంతో వారి ప్రయాణానికి కొద్దిగా జాప్యం ఏర్పడింది. స్వస్థత పొందిన తరువాత ఆయన తన పయనాన్ని తిరిగి కొనసాగించాడు. ఆయన యుగాండా దేశపు తీర ప్రాంతం నుండి ఆ దేశపు కీకారణ్యాలలోని "ఎమ్ బి వ్యా" కు 230 మైళ్ళ రోడ్డును నిర్మించాడు. సువార్తని ఆ దేశ ప్రజల హృదయాలకు చేరవేయగల మార్గంగా అతను ఈ రోడ్డును చూశాడు.
మెక్ కే గారు స్థానిక మూఢనమ్మకాలని పారద్రోలడం కోసం కూడా ఎంతో ప్రయాసపడ్డారు. స్థానిక మా-

యలు, మంత్రాల నుండి అక్కడ ప్రజలను బయటకు తీసుకురావడం కోసం అతను ఒక తాయత్తును కొని, దాన్ని వారి ముందరే కాల్చివేశాడు. ఆయనకు ఏమీ కాకపోవటంతో అక్కడి ప్రజలందరూ అతన్నీ, అతని సువార్తనీ నమ్మడం ప్రారంభించారు. ఆ దేశ రాజు గారి తల్లి గారు మరణించడంతో, ఆమె కోసం ఎంతో అందమైన సమాధి పెట్టె ని తయారు చేయడం ద్వారా మెక్ కే గారు ఆ రాజు గారి ఆదరణ కూడా సంపాదించారు. మెక్ కే గారు అక్కడ ఒక కర్మాగారాన్ని ప్రారంభించి యుగాండా ప్రజలు ఇనుమును వంచడాన్ని, వివిధ రకాల పరికరాలను తయారు చేయడాన్ని వారికి నేర్పించారు. అతని సాంకేతిక మెళకువలని గుర్తించిన ఆ ప్రాంతం అతనికి "పనిచేసే తెల్లవాడు" అనే ముద్దు పేరుని పెట్టారు. ఎందుకంటే, అక్కడి సంస్కృతిలో పురుషులందరూ యుద్ధాలకు వెళ్తూ ఉండేవారు లేదా రాజు గారి సభలో చర్చలు చేస్తూ ఉండేవారు, స్త్రీలు ఇతర పనులన్నీ చేసేవారు. యేసుక్రీస్తు సైతం వడ్రంగివానిగా పనిచేశాడని, ఆయన వారికి వివరించి, "పనిచేయడం - మర్యాద కరమైన కార్యం" అని చాటి చెప్పారు.

మంచినీటి కోసం బావుల్ని తవ్వించిన ఆయన స్థానిక ప్రజల ఆరోగ్యం మెరుగుదలకు ఎంతో కృషి చేశారు. మంచినీరు లభించడంతో అనారోగ్యాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఆయన తాను తీసుకువచ్చిన ప్రింటింగ్ యంత్రం ద్వారా అనేక పుస్తకాలు ముద్రించి స్థానిక ప్రజలకు వ్రాయటం, చదవడం నేర్పించారు. స్థానిక భాషలోకి క్రొత్త నిబంధనను సైతం అనువదించారు. ఆయన, అనేక సాంకేతిక -సాంఘిక సేవలు చేసినప్పటికీ ఆయన తన ముఖ్యమైన, ఆత్మలను గెలిచే కార్యాన్ని తన కనుదృష్టి నుండి ఎన్నడూ తప్పిపోకుండా చూశారు. "ఆత్మల కొరకు ప్రజ్వలించే హృదయాన్ని నాకు ఇవ్వు, నశించే ఆత్మలను రక్ష గల యేసుక్రీస్తుకు ఈ ప్రజలకు మధ్య ఒక గొలుసుగా (లంకెగా) నన్ను నిలుపు", అని ఆయన ప్రార్థించేవారు.

సెంబెర అనే ఒక స్థానికుని మొట్టమొదటి మారుమనస్సు, రక్షణ ద్వారా దేవుడు అతని ప్రార్థనలకు సమాధానం ఇచ్చారు, ఆ తర్వాత రాజ పరివారంలోని ముగ్గురు వ్యక్తులు కూడా యేసుక్రీస్తు అంగీకరించారు. ఒక దశలో, ఆ దేశ రాజుగారు బాప్తిసం తీసుకోవడానికి ముందుకు వచ్చాడు. అయితే అతను ముందు- బహు భార్యత్వాన్ని, మంత్రవాదాన్ని, బానిస వ్యాపారాన్ని ఇతర తెగలపై యుద్ధాలను ఆపివేయాలని మెక్ కే గారు తెలియజేయడంతో రాజు అందుకు నిరాకరించాడు.

## శ్రమలు, త్యాగాలు

కాలం గడిచిన కొద్దీ ఉగాండాలో నాటకీయంగా హింసలు చెలరేగాయి. రాజు గారి మరణం దానికి ఆజ్యం పోసింది. రాజుగారి అంత్యక్రియలు కోసం 200 మందికి పైగా ప్రజల్ని బలి ఇవ్వడం జరిగింది. ఇటువంటి మూర్ఖపు బలులు ఆపమని మెక్ కే కొత్త రాజుతో ఎంతో వాదించాడు. కొత్త రాజైన మ్వాంగ్వ మరింత కిరాతకంగా క్రైస్తవులపై హింసలు రాజేశాడు. వందల మంది క్రైస్తవులకు మరణ శిక్షలు విధించాడు, సువార్త అంగీకరించిన ఎంతో మందిని సజీవంగా కాల్చివేశాడు.

అలెగ్జాండర్ మెక్ కే గారి జీవితం కూడా ఆపదలో పడింది అయినా ఆయన తాను చేపట్టిన మిషన్‌ను వదలక స్థిరంగా పట్టుకున్నారు. హెన్రీ స్టాన్లీ వంటి అనేకమంది తోటి మిషనరీలు వచ్చి ఆయన్ని బలపరిచారు, ఈ స్టాన్లీ గారి పత్రికే మెక్ కే గారు ఆఫ్రికా రావడానికి ముఖ్య కారణం. అనారోగ్యం, ఆకలి లేమి ఉన్నప్పటికీ వారు ఆయన తన పరిచర్యను కొనసాగించారు. చివరికి 41 సంవత్సరాల చిన్న వయస్సులో అంటే 1890 ఫిబ్రవరి 8వ తారీఖున అలెగ్జాండర్ మెక్ కే గారు ప్రభువు పిలుపు అందుకున్నారు.

## మరణశాసక సాక్ష్యం

ఆఫ్రికా దేశంలో 14 సంవత్సరాలు పరిచర్య చేసిన అలెగ్జాండర్ మెక్ కే గారు తన స్వదేశానికి ఎన్నడూ తిరిగి వెళ్లలేదు. ఆయన ఎంతో చిన్న వయసులో మృతి చెంది గొప్ప సాక్షాన్ని కలిగి ఉన్నారు. 1922లో ఫాజిల్ మ్యాథ్యూ గారు ఆయన గురించి ఇలా రాశారు- "నేడు ఉగాండా దేశ రాజైన కవాడి ఒక క్రైస్తవుడు. ఆ రాజధానిలో ఎంతో అద్భుతమైన చర్చి నిర్మించబడింది. ఉగాండా దేశంలో 70 వేల మంది క్రైస్తవులయ్యారు. బానిస వర్తకం పూర్తిగా రూపుమాపబడింది. విగ్రహాలకు నరబలి ఇవ్వడం ఆపివేయబడింది".

ఈ మార్పులన్నిటినీ చూడడానికి అలెగ్జాండర్ గారు బ్రతికి లేరు. కానీ వీటన్నింటి కోసం ఆయన ఎంతో మూల్యం చెల్లించారు, అది ఎన్నడూ వ్యర్థం కాలేదు. ఉగాండా మారిపోవడానికి ఆయన ఎంతో త్యాగపూరిత, నిబద్ధత కలిగిన మార్గాన్ని వేశారు. ప్రపంచవ్యాప్తంగా, పరిచర్య చేయడానికి సిద్ధపడే అనేకమంది క్రైస్తవులకు, మిషనరీలకు అలెగ్జాండర్ మర్డోక్ మెక్ కే గారి జీవితం గొప్ప ప్రేరణగా నిలుస్తూ ఉంది.

అక్టోబర్
1
మంగళవారం

పుట్టిన రోజు
టి. యువనేష్

# జమ్మూ

## నరోత్

### జీవర్ జోస్వా & ప్రియా దేవి

2 వ్యక్తులు తమ పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 4 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు దాదాపు 670 మందికి సువార్త కరపత్రాలు అందించబడ్డాయి. జిమ్వా, జన్సిల్ సోక్ గ్రామాల్లో విబిఎస్ నిర్వహించాము. నగరి గ్రామంలో సీకర్స్ క్యాంపు నిర్వహించాము. థాలోర్ గ్రామంలో కొత్త ఆరాధన బృందం స్థాపించబడింది.

నక్రి గ్రామంలో ఆరాధనకు అనువైన స్థలం కోసం. తన క్రైస్తవ విశ్వాసాన్ని వదులుకోమని సహోదరి పచానీని బలవంతం చేస్తున్న కుటుంబ సభ్యుల పశ్చాత్తాపం కోసం. గర్భాశయంలో కణితి ఉన్న కొత్త విశ్వాసి స్వప్న వైద్యం కోసం. సైనిక పరీక్ష పూర్తి చేసి, ఉద్యోగ అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న ఆశిష్ మరియు సుమన్ కోసం. ఊపిరి పీల్చుకోడానికి ఇబ్బందిపడుతున్న బాధపడుతున్న శశిపాల్ సంపూర్ణ ఆరోగ్యం కొరకు. సునీల్ ఉద్యోగం పొందుకునేటట్లు

## ఆర్. ఎస్. పురా

### లుంజలాల్ సాంగ్‌థాట్ & మేరీ నెంగ్నీకిం

మంజీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్ మరియు జనతా సింగ్ కుటుంబాలు తమ ఇళ్లలో ఇబ్బందికరమైన పరిస్థితుల నుండి విడిపించబడ్డారు. సురక్షితమైన స్వీయ-ప్రసవానికి సఖరీనాకు ప్రభువు సహాయం చేశారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన పాటియాలా గ్రామానికి చెందిన విష్ణును విశ్వాసులు కాపాడారు.

కులియన్ కమ్యూనిటీ ప్రజలు క్రమం తప్పకుండా చర్చికి హాజరు కావడానికి మరియు విశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపడానికి. అగర్స్కాక్‌కు చెందిన అమర్‌సింగ్ డ్రగ్స్ అలవాటు నుండి విడిపించబడునట్లు. కడపూర్, కులియన్ మరియు అగర్స్కాక్ గ్రామాలలో బైబిల్ తరగతులు క్రమం తప్పకుండా జరుగునట్లు మరియు అనేకులు హాజరగునట్లు. వెన్నెముక సమస్య నుంచి సునీతకు స్వస్థత కొరకు.

## నౌషేరా

### షేక్ సుభాని & ఇమి బాకియా

కావన్, పల్లి గ్రామాల్లో జరిగే సువార్త పరిచర్య ద్వారా నాలుగు కుటుంబాలు విశ్వాసంలోకి వస్తున్నాయి. సియాల్ గ్రామానికి చెందిన అశోక్ బైక్‌పై ఇంటికి వెళ్తుండగా బండరాయి పడిన ఘటనలో చేయి విరిగి ప్రాణాలతో బయటపడ్డాడు. ఛత్తీస్‌ఘర్ నుండి వలస వచ్చిన విశ్వాసులు దేవుని వాక్యాన్ని ఇతరులతో పంచుకుంటున్నారు. నీలం యొక్క 2 సంవత్సరాల కుమారుడు టెర్రస్ నుండి పడిపోయినప్పుడు తలకు గాయమైంది, కానీ ప్రాణాపాయ పరిస్థితి నుండి ప్రభువు కాపాడారు.

డోంగ్రి గ్రామానికి చెందిన ఆకాష్ - సుమన్ కుటుంబం పిల్లలతో ఆశీర్వదించబడాలని. యూరి నరీ ట్రాక్ సమస్య నుంచి కోలుకుంటున్న 8 ఏళ్ల సిబి కొరకు. మూగ చెవిటియైన కుంగి అనే అమ్మాయి తప్పిపోయింది, క్షేమంగా ఇంటికి తిరిగి రావడానికి. కాయ్ గ్రామ చర్చి వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో సరిచేయబడాలి. సామాజిక పరిమితులకు భయపడుతున్న విశ్వాసులు చర్చిలో ఆరాధనకు హాజరయ్యేందుకు సిద్ధపడాలి.

అక్టోబర్
2
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

విరేంద్ర కుమార్, శ్రీమతి సునీత వీరేంద్ర కుమార్, డేవిడ్సన్ రాజాసింగ్, దేశాయ్ దిలిప్‌భాయ్

## బజల్దా

### వసావే ఏలేష్ ప్రభు & సునీత వేచా

చెల్లా, డియల్, డియెూట్, రామ్ కోటే మరియు మన్వాల్ గ్రామాలలో నిర్వహించిన పిల్లల సమావేశానికి 96 మంది పిల్లలు హాజరయ్యారు. ప్రార్థన ద్వారా ఏడు కుటుంబాలు కొత్తగా రీచ్ అవగలిగాము. దియాల్ గ్రామంలోని మహాసా కమ్యూనిటీకి చెందిన పాల్వంత్ సింగ్ కుటుంబం ప్రభువుపై తమ విశ్వాసాన్ని ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారు.

సువార్త విన్న ప్రజలు ప్రభువును అంగీకరించాలి. ప్రమాదంలో కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతున్న మా మిషనరీ భార్య సునీత కొరకు. వైద్య సదుపాయం లేని బజాల్దా ప్రజలకు వెంటనే వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయబడాలి. విశ్వాసులను చులకన చేసి, విస్మరించి, మార్పు రాకుండా ఇబ్బంది పెట్టే మహాస కమ్యూనిటీలోని కుల సమస్య సమసిపోవునట్లు.

# హిమాచల్ ప్రదేశ్

## అన్నీ

### జిన్ సామ్ చింగ్ & హెూయిహ్ కిమ్

ఒక వ్యక్తి తన పాపాలను ఒప్పుకొని క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాడు. సువార్త రెండు గ్రామాలలో ప్రకటించబడింది మరియు దాదాపు 60 సువార్త కరపత్రాలు మరియు 20 కొత్త నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. క్రైస్తవ విశ్వాసాన్ని స్వీకరించిన రాజీ మరియు సమత్రంను బట్టి. విశ్వాస ప్రార్థనల ద్వారా దురాత్మ నుండి రీనా విముక్తి పొందింది. చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

చర్చికి కొత్తగా వచ్చిన - చిత్ర, వర్ష మరియు సీతాదేవి సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందాలని. మహేష్ కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు. దేవుని మహిమ కోసం తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములను రజనీ మరియు చంద్ర పొందుకునేటట్లు. గుండె జబ్బుతో ఆసుపత్రిలో చేరిన సిరోదేవి పూర్తి వైద్యం పొందేందుకు.

# అక్టోబర్ 3
గురువారం

**పుట్టిన రోజు**
రాబిన్సన్ హన్స్‌డక్

## రాంపూర్

### డొలాపావో గిట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

ఒకరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 7 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు దాదాపు 655 మంది వ్యక్తులకు సువార్త కరపత్రికలను అందించాము. జోతి కుమార్తె మరియు సుమిత కొడుకు దురాత్మబారి నుండి విడిపించబడ్డారు. బైక్‌పై వెళ్తూ ప్రమాదానికి దీపక్‌ను ప్రభువు అద్భుతంగా రక్షించారు.

కౌషా గ్రామ విశ్వాసులు ఐక్యంగా ఉండునట్లు. హీరాదేవి కొడుకు, కూతురి మధ్య వచ్చిన విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం కోసం. ఆవరి ఫీల్డ్ పరిచర్యలో ఫలవంతమగునట్లు. దీపక్ మద్యవ్యసనాన్ని విడిచిపెట్టి మారుమనస్సు పొంది తన కుటుంబంలో కలిసి జీవించునట్లు. చర్చి అభివృద్ధి కోసం విజయవంతంగా నిర్వహించబడే ప్రణాళికాబద్ధమైన పరిచర్య కొరకు.

## థానేదార్

### జెబర్సన్ & గాయత్రి

4 గురు వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు మరియు చర్చికి క్రమంగా వస్తున్నారు. 13 గ్రామాల్లో ప్రార్థనలు నిర్వహించి 60 మందిని వ్యక్తిగతంగా కలిశాము. స్థానిక సువార్తికుడు హరేంద్ర సింగ్ కుటుంబం బిడ్డతో ఆశీర్వదించబడింది. చాలా చోట్ల కొండచరియలు విరిగిపడినప్పటికీ దేవుడు మన మిషనరీలు మరియు విశ్వాసుల ఇళ్ళు మరియు జీవితాలను రక్షించాడు.

థెర్సారా, మొక్డా మరియు బిజుధర్ గ్రామస్తుల కోసం, అక్కడ సువార్త పరిచర్య కొరకు ప్రేయర్ వాక్స్ నిర్వహించునట్లు. బాల్‌వాడి గ్రామానికి చెందిన సరస్వతి దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. చిల్లారు గ్రామంలోని శకుంతలా దేవి గృహంలో ఆరాధన ప్రారంభించునట్లు. గర్భాశయంలో కణితితో బాధపడుతున్న మంజు స్వస్థత పొంది, త్వరగా గర్భం దాల్చునట్లు.

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ & సంగీత

సువార్త మొదటిసారిగా మూడు గ్రామాలలో ప్రకటించబడింది. 7 చోట్ల ఒకరోజు ఉపవాస ప్రార్థన జరిగింది. నాలుగు గ్రామాలలో ఫాలోఅప్ మినిస్ట్రీ ద్వారా ప్రజల ఇళ్లకు వెళ్లి పరిచర్య చేయడం జరిగింది. ప్రయాణం మరియు పరిచర్య సమయంలో దేవుని రక్షణను బట్టి. మిషనరీలు మరియు విశ్వాసులందరి మంచి ఆరోగ్యాన్ని బట్టి.

డాంగ్లీ గ్రామంలోని విశ్వాసులు తమ పాత విశ్వాసానికి తిరిగి వెళ్ళేటట్లు బలవంతం చేయబడుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు వచ్చునట్లు. చోపాల్, జిక్నీల్రా మరియు కుప్వి గ్రామాలలో పరిచర్య కొరకు. కొంతమంది పాసట్లర్లు తప్పుడు బోధలతో ప్రజలను మభ్య పెడుతున్నారు. మిషనరీ కుటుంబం పిల్లలతో ఆశీర్వదించబడటానికి.

అక్టోబర్
4
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి తెనెటి ఉత్తమశ్రీ ఇశ్రాయేల్

# పంజాబ్

## మానస

### డెబ్రతో బిస్వాస్ & మన్నా సింగ్

8 మంది వ్యక్తులు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. 2 చోట్ల సత్సంగ సమావేశాలు, 4 చోట్ల జీసస్ ఫిల్మ్, 2 చోట్ల మహిళా సభలు నిర్వహించారు. గులాబ్ సింగ్ ప్రార్థనలకు సమాధానంగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాడు. ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వ సంస్థలో సీటు సంపాదించిన హర్ప్రీత్ కౌర్. విశ్వాసులు పని కొరకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో మూసివేసిన పోగా చర్చి ఇప్పుడు తిరిగి తెరవబడింది.

మండెర్మా, కోకియూర్ మరియు మమ్‌గట్కి గ్రామాలలో నత్సంగ్ నమావేశాలు నిర్వహించునట్లు. పోగా చర్చిలోని గుర్జిత్ సింగ్ తన భార్యను ఆరాధనకు రాకుండా అడ్డుకుంటున్నందుకు అతని పశ్చాత్తాపం కోసం. 30 ఏళ్ల సంపి సింగ్‌కు తగిన ఉద్యోగం కొరకు మరియు కుటుంబ పోషణ కొరకు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పరమేశ్వరి కౌర్ ఆరోగ్యం మరియు సంపూర్ణ స్వస్థత కొరకు.

# హర్యానా

## కలన్వాలి

### విజయకుమార్ ఆర్ & జెబల

పిల్లలకు బైబిల్ తరగతుల ప్రత్యేక శిబిరం నిర్వహించగా 25 మంది పిల్లలు పాల్గొన్నారు. సావంత్ కారా గ్రామానికి చెందిన హమీందర్ సింగ్ దుష్టాత్మ ప్రభావంతో తన కుటుంబాన్ని మరియు గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తుండగా ప్రార్థనల ద్వారా విముక్తి పొందాడు. కొన్ని చర్చిలలో మహిళల సమావేశం ఫలితంగా మహిళా ప్రార్థన సమూహాలు ప్రారంభించబడ్డాయి.

ఇంజెక్షన్ల ద్వారా మత్తులో ఉన్న దేవు గ్రామానికి చెందిన జస్వీర్ సింగ్ మరియు 13 ఏళ్ల బాలుడు హర్మాన్ మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి పొందాలని. జగ్మోలి గ్రామంలో విశ్వాసుల సమావేశాన్ని నిర్వహించడం కోసం. కొత్తగా పరిచయమైన హర్మీంథర్ సింగ్ మానసిక ఒత్తిడి నుండి విడుదల కొరకు. ఆడెన్ సబ్‌ఫీల్డ్‌లో కొత్తగా చర్చికి హాజరయ్యే 6 కుటుంబాలు విశ్వాసంలో బలపడునట్లు.

## అక్టోబర్ 5 శనివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి రాఖీ మార్డ్

## తోషం

### అజయ్ బర్డే

ఒక వ్యక్తి యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. స్త్రీ మరియు పురుషుల కూడికలు నిర్వహించబడ్డాయి. చర్చి పెద్ద పవన్ భాయ్ తన పంటలకు పురుగుల మందు పిచికారీ చేస్తున్నప్పుడు అతనికి తెలియకుండా రసాయనం అతని కళ్ళలో పడినప్పుడు చూడలేని పరిస్థితిలో ప్రార్థించి నీటితో కడుగుకొనగా తిరిగి చూడగలిగాడు.

బాలవాన్ గ్రామంలో కొత్తగా ప్రారంభించిన ఆరాధనను నిర్వహించడానికి విశ్వాసులు ఎదుర్కొంటున్న అడ్డంకి తొలగునట్లు. గ్రామస్తుల నుండి ఒత్తిడి కారణంగా యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సంకోచించే వారికి పరిశుద్ధాత్మ ధైర్యం కొరకు. తరచుగా ఫిట్స్ వచ్చే తత్మ గ్రామానికి చెందిన ప్రవీణ్ స్వస్థత కొరకు.

## రాజస్థాన్

**కాజువాలా**

### కుమార్ వి & ప్యాట్రిసియా తమిళ్ సెల్వి

5 గ్రామాలలో నిర్వహించబడిన గృహ పరిచర్య ద్వారా సువార్త అనేక ఇండ్లలో ప్రార్థన సమావేశాలను నిర్వహించాము. జస్బీర్‌సింగ్ ఇంట్లో నిర్వహించిన ప్రార్థనా సమావేశానికి పలువురు కొత్తవారు హాజరయ్యారు. సరిహద్దు భద్రతా బలగాలు అడ్డుకున్న 23 బిడి గ్రామంలోని ఆరాధన తిరిగి పునఃప్రారంభించబడింది. నూతన విశ్వాసుల కోసం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి 4 కుటుంబాలు హాజరయ్యాయి.

అధిక వర్షాల కారణంగా పంటలు నాశనమయ్యాయి. మన విశ్వాసులను ఆర్థిక నష్టాల నుండి రక్షించబడునట్లు. గురుప్రీత్ సింగ్‌తో కలిసి తమిళనాడులో పరిచర్య అవగాహనకు వెళ్ళిన బృందం వారి అనుభవాలను పంచుకుని అనేకుల ను ప్రోత్సహించారు.విశ్వాసులు తమ గ్రామంలోని ఇతరులను ప్రభావితం చేస్తూ సాక్ష్యమిచ్చే జీవితాల ను గడపడానికి.

## హనుమాన్‌ఘర్

### ముధవతు రాజు నాయక్ & భూక్యా ఝాన్సీ భాయ్

4గురు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. వివాహమైన 5 సంవత్సరాల తర్వాత మాన్‌సింగ్ కుటుంబానికి క్రీస్తుపై ఉన్న విశ్వాసం కారణంగా పాప పుట్టింది. సునీతా కౌర్ దురాత్మబారి నుండి ప్రార్థనల ద్వారా విడుదల పొందింది. ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లి ఒక సంవత్సరం తర్వాత రమేష్ క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చాడు.

ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ వలన ఇబ్బందిపడుతున్న నిర్మల్ వైద్యం కోసం. ఔర్ కథా సింగ్ తాను తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు మంచి ఉద్యోగంలో చేరునట్లు. విశ్వాసులైన సన్నీ, సవితలకు మంచి జీవిత భాగస్వాముల కొరకు. అజయ్‌కి మంచి ఉద్యోగం కొరకు. గౌరి సురక్షిత ప్రసవం కొరకు.

**అక్టోబర్ 6 ఆదివారం**

## సమ్రానియ

### మీనుగ అదెప్ప & రాంపురం పెద్దక్క

పిరోలి గ్రామంలో సువార్త ప్రకటించబడింది. లోహారి చర్చిలో జరిగిన 3 రోజుల ఉపవాస ప్రార్థనలో 30 మంది విశ్వాసులు పాల్గొని ప్రార్థించారు. విశ్వాసులకు ఆధ్యాత్మిక పునరుజ్జీవన సమావేశం మరియు చర్చి పెద్దలకు శిక్షణ శిబిరం నిర్వహించారు. దేవుడు ఈ ప్రాంతంలో మంచి వర్షాలు కురిపించాడు.

ఎమిలిపురా గ్రామం నుండి వెనక్కి తగ్గిన విశ్వాసులు తిరిగి విశ్వాసంలోకి రావాలని. క్యాన్సర్‌తో బాధపడుతున్న గోపాల్‌పురా గ్రామానికి చెందిన కువెర్సింగ్‌కు స్వస్థత కోసం. ఈ గ్రామంలో సువార్త పరిచర్య కొరకు. స్థానిక సువార్తికుడు బల రాం మరియు కైలాష్ భద్రత కొరకు. మానసిక కుంగుబాటుతో బాధపడుతున్న పెద్ద రాంసింగ్ వైద్యం కోసం.

## ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కొంకణి సుమిత్రాబెన్

రాంపుర, సాకోర్ మరియు మహాల్‌పురా గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మలేరియా నుంచి కోలుకున్న జగదీప్ కౌర్. దుష్టాత్మ నుండి విముక్తి పొందిన అన్నిక. ప్రమాదవశాత్తూ మొదటి అంతస్తు నుండి జారి పడి గాయపడకుండా తప్పించుకున్న ఆదిత్యపై ప్రభువు యొక్క అద్భుత రక్షణను బట్టి. తుంటిలో కణితి కారణంగా కూర్చోలేక, నడవలేక ఆసుపత్రిలో చేరిన సోనావతి విశ్వాసుల ప్రార్థనలతో వైద్యం పొందింది.

మన విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల మరియు వారి గ్రామాలలో ఇతరులకు సాక్షులుగా జీవించునట్లు. ప్రణాళికాబద్ధంగా జరగబోయే చర్చి పెద్దల సమావేశం కోసం, డ్రగ్ అడిక్షన్ అవేర్‌నెస్ ప్రోగ్రాం, అడల్ట్ లిటరసీ ప్రోగ్రాం, గాస్పెల్ ఔట్‌రీచ్ మినిస్ట్రీ ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగునట్లు. ప్రేగులలో ఇన్ఫెక్షన్ నుండి గుర్మీత్ సింగ్, టిబి నుండి రోహిణి, గుండె జబ్బు నుండి అన్నిక మరియు కిడ్నీ వ్యాధి నుండి ప్రశాంత్ సింగ్ వైద్యం కోసం.

## ప్రభువు సాతాను తలను చితుకతొక్కాడు.

మధ్యప్రదేశ్‌లోని ధుల్కోట్ ఫీల్డ్‌లోని బిబ్రానా గ్రామానికి చెందిన 28 ఏళ్ళ జల్లి దురాత్మ దాడికి గురై గత మూడు నెలలుగా బంధించబడింది. ఆమె కుటుంబం ఆమెను చాలా మంది మంత్రగత్తెల వద్దకు తీసుకువెళ్లింది. వైద్యులు, డబ్బు ఖర్చు చేసి కర్మలు చేసినా ఆమెకు ఉపశమనం కలిగించలేకపోయారు. చివరగా, సరోండి మాల్ గ్రామంలో ప్రార్థనా సమావేశానికి ఆమెను తీసుకువచ్చినప్పుడు, విశ్వాసులు ఆమె విడుదల కోసం కన్నీళ్లతో ప్రార్థించగా ఆమె వెంటనే విడుదల చేయబడింది. ఈ అద్భుతం ద్వారా, చాలామంది ప్రభువును విశ్వసించారు. దేవునికే మహిమ కలుగును గాక!

## అక్టోబర్ 7
సోమవారం

### పుట్టిన రోజు

విజయ్ ప్రసన్న ఐజక్, శ్రీమతి సరోజిని నర్జారీ

## కిచ్చా

### బిభాబా పాణి & బితిక నాయక్

సువార్త ప్రకటన కోసం 3 గ్రామాలలో ఉన్న అవకాశాలను బట్టి. ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించడం కోసం తన ఇంటి తలుపులు తెరిచిన గురునాం సింగ్‌ను బట్టి. రాంప్రకాష్, దీవక్ కుటుంబాలు తమ విశ్వాసంలో ఎదుగుతున్నందుకు. రైసిక్ కమ్యూనిటీకి చెందిన పాల్దేవ్ మరియు సువార్త పట్ల గొప్ప ఆసక్తిని కనబరిచే అతని కుటుంబ సభ్యులు ప్రభువును విశ్వసించునట్లు.

ఈ ఫీల్డ్‌లోని 95 గ్రామాలలో సువార్త ప్రకటించబడాలని. రైసిఖ్, కుమోని మరియు పహాడీ ప్రజలు సువార్త వినడానికి మొగ్గు చూపడం కోసం. గురుద్వార నుండి వ్యతిరేకతను ఎదుర్కొనే క్రైస్తవుల కోసం. బోడోలి, సజన, న్యూమంగల్, లాల్‌పూర్, కసన్‌పురా, బోడోరి, ప్రితాపూర్, సిమోలిన్, దొడోరం, శాంతిపురి గ్రామాలలో సువార్త ప్రకటన కోసం ప్రభువు తలుపులు తెరుచునట్లు.

## నానక్‌మట

### రామసామి ఆంథోని & రాజం

ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ప్రార్థనల అనంతరం ఆయుష్‌కు రక్తస్రావం ఆగిపోయింది. ప్రార్థనల ద్వారా సల్జిత్ కౌర్ దురాత్మబారి నుంచి విడుదల పొందింది. రక్త వాంతులతో బాధపడుతున్న త్రిలోక్ సింగ్ ప్రార్థన ద్వారా కోలుకున్నారు.

స్థానిక గురుద్వార ద్వారా హరియా, అమెరికాడా మరియు ఇస్లాం గ్రామాలలో క్రైస్తవ సమావేశాలకు హాజరయ్యేందుకు విశ్వాసులకు ఉన్న ఆంక్షలను మార్చడానికి. పింకీ త్రిలోక్ సింగ్ మరియు శివాని కుటుంబాలు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి. బల్జీత్ కౌర్ మరియు రోహిణి తగిన జీవిత భాగస్వాములను పొందేందుకు.

# ఉత్తర ప్రదేశ

## బస్తీ

### శ్రీనివాసన్ & షీబా

ఒక కొత్త గ్రామంలో సువార్త ప్రకటించబడింది. దాదాపు 250 మంది మొదటిసారిగా సువార్తను విన్నారు. పడపన్ చర్చిలో నిర్వహించిన యువజన శిక్షణను ప్రభువు ఆశీర్వదించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హింసల మధ్య మన విశ్వాసులకు మరియు మిషనరీలకు ఇంతవరకు దేవుని కాపుదల మరి యు భద్రతను బట్టి.

మూర్ఛ వ్యాధి నుండి శిశువు రవి రథన్ స్వస్థత కోసం. దుష్ట ఆత్మ నుండి ప్రియా చోదరి విడుదల కోసం. విశ్వాసులు తమ జీవనోపాధిని కొనసాగి ంచడానికి తగిన ఉద్యోగాలను పొందుకొనునట్లు. ప్రణాళికాబద్ధమైన ఆధ్యాత్మిక సమ్మేళనం మరి యు మహిళా సమ్మేళనాన్ని అడ్డంకులు లేకుండా నిర్వహించడం కోసం.

## అక్టోబర్ 8 మంగళవారం

**పుట్టిన రోజు**
అరవింద్ కుజుర్

## ఘటంపూర్

### జంఖోలున్ తౌతంగ్ & గై థియాన్చింగ్ హౌజెల్

విశ్వాసుల బంధువులకు శుభవార్త తెలియజేయడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఇతర మతాల నుండి గణనీయమైన సంఖ్యలో వ్యక్తులు కార్యక్రమానికి హాజరయ్యారు. తన కుటుంబ సభ్యులను చర్చికి రానీయకుండా అడ్డుకున్న బలరాంపూర్ స్వయంగా చర్చికి వచ్చారు. వంట చేస్తుండగా సిలిండర్ పేలిన సంఘటనలో రమాదేవిని ప్రభువు కాపాడాడు. జగదీష్, గోపాల్‌లను ప్రమాదం నుంచి దేవుడు కాపాడాడు.

సువార్త ప్రకటన పట్ల ఆసక్తి చూపే సంజయ్, మనీష్, ఖుషీరాం మరియు రాజు దేవునిపై విశ్వాసం పెరగాలని. కొత్త విశ్వాసి మిథున్ దుష్ట ఆత్మ నుండి విడుదల కావడానికి.

## మధ్యప్రదేశ్

### ఆర్ ఎస్ పురా

#### లుంజలాల్‌హోకిప్ & మేరీ నీంగ్నేకిం

11 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు. సువార్తకు ఎప్పుడూ వ్యతిరేకత ఉండే పోపురా, రాంపూర్, బుస్థండ్ మరియు దోండుకువా గ్రామంలో తెరవబడిన తలుపులను బట్టి. 200 మంది విశ్వాసులు చిలోడియా గ్రామంలో 3 రోజుల ఉపవాస ప్రార్థనకు హాజరయ్యారు మరియు వారి సంఘం కొరకు ప్రార్థించారు. సాయా గ్రామవాసి ధులియా శరీరమంతా వాపు మరియు చీముతో ఇబ్బందపడుతు చర్చికి వచ్చిన సమయంలో ప్రభువు ఆమెను స్వస్థపరిచారు.

కడుపులో కణితితో బాధపడుతున్న సిప్పీపుర గ్రామానికి చెందిన బహదూర్ వైద్యం కోసం. రాయగడ గ్రామానికి చెందిన రాధేశ్యాం కాలేయ సమస్య నుంచి కోలుకోవడానికి. పరిచర్యను వ్యతిరేకించే ధులియా గ్రామానికి చెందిన దినేష్ పశ్చాత్తాపం కొరకు. గొంతులో కణితితో బాధపడుతున్న మండల్ వైద్యం కోసం. నాడి మరియు లక్ష్మి దుష్టశక్తుల బారి నుండి విముక్తి పొందేందుకు.

## గుజరాత్‌లో దేవుని రక్షణ

గుజరాత్ చోరంబా ఫీల్డ్‌లోని కస్వావో గ్రామానికి చెందిన రథిలాల్ అనే విశ్వాసి ప్రార్థనతో పనులను ప్రారంభిస్తాడు. వర్షం కురుస్తున్న ఒక ఉదయం, అతను తన పంటలను పరిశీలించడానికి వెళ్ళాడు. పొలంలో నడుచుకుంటూ వెళుతుండగా కింద పడిన విద్యుత్ తీగను తరలించేందుకు ప్రయత్నించి విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఆ సమయంలో హల్లేలూయా అని అరవగా సమీపంలోని పొలాల్లో పని చేస్తున్నవారు అతనికి సహాయం చేయడానికి పరిగెత్తుకు వచ్చారు. చేతులు కాలినా ప్రాణాపాయం లేకుండా బయటపడ్డాడు. విద్యుత్తు అధిక వోల్టేజీ ఉన్నప్పటికీ ప్రభువు స్వయంగా అతన్ని రక్షించాడు. హల్లెలూయా! సమస్త మహిమ దేవునికే!

## అక్టోబర్ 9 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

# నేపా నగర్

## గోపీకృష్ణన్ & మేనగ

9 మంది వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. రాత్రి నిద్రలో ఉన్నప్పుడు విషపూరితమైన పాము జిందాల్ దువేపై పడినప్పుడు ప్రభువు ఆమె ప్రాణాలను అద్భుతంగా రక్షించాడు. దురాత్మ ప్రభావం నుండి జియాలీకి ప్రార్థనల ద్వారా విముక్తి లభించింది. చికల్యా గ్రామంలో 102 మంది 3 రోజుల ఉపవాస ప్రార్థనకు హాజరయ్యారు. కూడడి గ్రామంలో చిన్న ప్రార్థనా బృందాన్ని ఏర్పరిచాము.

వింత వ్యాధితో బాధపడుతున్న శ్రేయా మాల్ గ్రామానికి చెందిన కాలురామ్ వైద్యం కోసం. మన పరిచర్యను వ్యతిరేకించే నందురాం, ధర్సింగ్ , సుర్ల, ధుల్ సింగ్, రాము, జన దివ్య, దావా, నాగల్, లుబ్రీ, సిద్ది మరియు చిలార కోసం. రీనా మరియు సురిత దురాత్మబారి నుండి విడుదల కొరకు. కాక్నా మరియు కోకోటి ప్రాంతాలలో సువార్త ప్రకటన కొరకు.

# చిరియా

## మహేంద్రన్ & పుష్పం

15 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు మరియు చర్చిలో చేరారు. దేవలియా, బిల్ఘూట్, సోమల్ఘూట్ జాడియా మరియు తరవాడి గ్రామాల చర్చిలలో జరిగిన ఒక రోజు ఉపవాస ప్రార్థనలో చాలా మంది విశ్వాసులు దేశం కోసం ప్రార్థించారు. రెండు రోజుల యువజన శిబిరానికి 80 మంది యువకులు హాజరై క్రీస్తు కోసం జీవించాలని నిర్ణయించుకున్నారు.

ఇటీవల మరణించిన 3 నెలల పాప తల్లిదండ్రులు అనర్సింగ్ కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. రోహిణి మరియు పార్కిబెన్ కాలేయంలో మంట నుండి నయం కావడానికి. మున్నా మరియు గాయత్రి దంపతులు ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి. ఐదేళ్ల బాలిక రేణు మానసిక ఎదుగుదల కోసం.

# ధర్

## సంతు మరాండి & రాఖి

బెక్కలియా అనే కొత్త గ్రామంలో సువార్త ప్రకటించబడింది. డప్పాపాని గ్రామంలో విశ్వాసుల ఆత్మీయ సమావేశం మంచిగా జరిగింది. కున్వార మరియు బవంతలై గ్రామాలలో నిర్వహించిన రాత్రి సమావేశాలలో సువార్త ప్రకటించబడింది. సోల్ విన్నర్స్ ట్రైనింగ్, ఎల్డర్స్ ట్రైనింగ్ మరియు ప్రేయర్ గ్రూప్ లీడర్స్ ట్రైనింగ్‌లు ఆశీర్వాదకరంగా జరిగాయి.

తన భార్యను కోల్పోయిన కొత్త విశ్వాసి కమల్ భాయ్‌ ఆదరణ కొరకు. ఉమర్బన్ మరియు మనవర్ గ్రామాలలో సువార్త ప్రకటనకు అనుకూలత కొరకు. రొమ్ములో తిత్తితో బాధపడుతున్న మంగళ (18 సం॥రాలు) మరియు రోష్ని (23 సం॥రాలు) సుర్మే (18 సం॥రాలు) రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. పానక గ్రామంలో ఆరాధన బృందం ప్రారంభం కొరకు. డబ్బాపాని, నయాపురా మరియు చంబల్టా గ్రామాలలో మహిళల శిబిరం కొరకు.

అక్టోబర్
10
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి చిత్ర పొన్నుసామి, హరిబాబు గుండ్ర, సంతు మరాండి

## గుణ

### సతీష్ & షర్మిల

మోహన్‌పూర్ గ్రామానికి చెందిన గ్నాచవుక కొరకు మిషనరీ ఫోన్‌లో ప్రార్థించినప్పుడు విషపూరిత పాము కాటు నుండి దేవుడు స్వస్థపరిచాడు. ఉదయపూర్ గ్రామానికి చెందిన సరిత విద్యుదాఘాతానికి గురై 1 గంటపాటు అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు విశ్వాసులు ప్రార్థించగా ఆమె రక్షించబడింది. రంజా గ్రామంలో ముగ్గురు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. చర్చి పెద్ద రాంచంద్ బరేలా 21 రోజులుగా మలేరియాతో బాధపడుతున్నప్పుడు దేవుడు స్వస్థపరిచాడు. నిర్వహించిన యువజన శిబిరంలో 25 మంది యువకులు పాల్గొన్నారు. ఈ ఫీల్డ్‌లో వాలంటీర్‌గా చేరిన కేమ్ సింగ్ కోసంను బట్టి స్తుతించండి.

లెగ్ బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న కమలేష్ కుమార్తె వైద్యం కోసం. కుటీభాయ్‌ను దెయ్యాల బారినుండి విడిపించాలి. కుక్కకాటుతో చికిత్స పొందుతున్న సోనియా కోసం. శిక్షణ కేంద్రం ఏ ర్పాటు చేయాలి. చిన్న చర్చి నిర్మించాలి

## దబ్రా

### సతికాంత్ పరిచా & సాగరిక ప్రధాన్

8 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించగా సుమారు 700 మంది ప్రజలు సువార్తను విన్నారు. సురేంద్ర రాత్రి సమావేశానికి హాజరైనప్పుడు దురాత్మబారి నుండి విడిపించబడ్డాడు. అలెక్స్ దేవుని వాక్యాన్ని పంచుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాడు. జీప్ టీమ్‌లో మళ్లీ చేరేందుకు సిద్ధంగా ఉన్న ఆకాష్ పురిహార్క్‌ను బట్టి.

పరిచర్యలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్న రాకేష్ పట్నాకర్ కొరకు. తల్లిని కోల్పోయిన మా వాలంటీర్ విశాల్ వర్మకు ప్రభువు ఆదరణ కొరకు. విజయ్ సింగ్‌కు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. జెకారియా తెగలో పరిచర్యను పునఃప్రారంభించడానికి తీసుకున్న ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించడానికి. ప్రేమ్ నగర్‌లో ఆగి పోయిన చర్చి నిర్మాణాన్ని పునఃప్రారంభించడం కోసం మరియు వ్యతిరేకిస్తున్న వారి కొరకు.

## మధ్యప్రదేశ్‌లో పక్షవాతం నుండి స్వస్థత

మధ్యప్రదేశ్ ఖర్గోన్ ఫీల్డ్‌లోని నవల్‌పురా గ్రామానికి చెందిన సలేన్ అనే బాలుడు కుష్టు వ్యాధితో బాధపడ్డాడు, దాని కారణంగా అతని కుడి కాలు కుళ్ళిపోయింది. అతను తన పరిస్థితి కారణంగానే కాకుండా, తన కుటుంబంపై మోపిన భారం కారణంగా కూడా బాధపడ్డాడు. వైద్య చికిత్స అందించినప్పటికీ అతని పరిస్థితి విషమంగా మారింది. చివరగా, అతను యేసుక్రీస్తు గురించి విని చర్చికి వెళ్లడం ప్రారంభించాడు. విశ్వాసులు అతని కొరకు ప్రార్థించగా కాలు నయం కావడం ప్రారంభించింది. పుండ్లు మూసుకుపోయాయి మరి యు అతను మళ్లీ నడవగలిగాడు. ప్రస్తుతం అతడు పూర్తిగా కోలుకున్నాడు.

## అక్టోబర్ 11
శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి మేరి పుష్పం డానియేల్,
గజేన్ చంద్రామరి

# జార్ఖండ్

## సిందూరియా

### బెంజమిన్ జ్యోతి & పుష్పిత రాణి బెహెరా

9 మంది వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు. 2 గ్రామాలలో నిర్వహించిన సువార్త పరిచర్య ద్వారా 162 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. 58 మంది ప్రార్థనలు చేయించుకున్నారు. మహిళల కొరకు ప్రత్యేక సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభువు ఈ ప్రాంతంలో వర్షపాతం ప్రసాదించాడు.

మా కొత్త విశ్వాసి ప్రకాష్ తన కుమారుడి మరణం కారణంగా అతని ఓదార్పు కోసం. విశ్వాసులు పని కోసం ఇతర నగరాలకు వలస రావడంతో, పట్కర్‌కోడ గ్రామంలో ఆరాధన కార్యక్రమాలు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. గ్రామస్తులు క్రీస్తుపై తమ వ్యక్తిగత విశ్వాసంలో ఎదగడానికి. స్థానిక సువార్తికులు మనోజ్ మరియు బిపిన్ తమ పరిచర్యలో నమ్మకంగా ఉండేందుకు.

## ధల్భూమ్‌ఘర్

### ప్రమోద్ కుమార్ & జశోదాబెన్

తరచుగా స్పృహతప్పి పడిపోయే మాకిరి గ్రామానికి చెందిన మాగి ముర్మా ప్రార్థనల ద్వారా వైద్యం పొందారు. ఈ ప్రాంతంలో మంచి వర్షపాతం కురిసినందుకు. దీపక్ హన్స్‌డా కుటుంబానికి దేవుడు అనేక సంవత్సరాల తర్వాత బిడ్డను అనుగ్రహించాడు.

మావుడాసోల్ గ్రామానికి చెందిన సోలన్ కిస్కు మరియు పక్డిసోల్ గ్రామానికి చెందిన డుప్పా కిస్కు అనే కొత్త విశ్వాసులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకొనేటట్లు. నిబద్ధతతో కూడిన పూర్తి సమయం మిషన్ కార్యకర్తలు దేవుని రాజ్య విస్తరణ కోసం పురికొల్పబడాలి. వివిధ వ్యాధులతో బాధపడుతున్న సమ్రాయ్, సామ్, సురనారామ్ మరియు పార్వతి వైద్యం కోసం. ప్రణాళికాబద్ధంగా రాబోయే చర్చి పెద్దల శిక్షణ మరియు విశ్వాసుల ఆధ్యాత్మిక శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడాలి.

## క్యాన్సర్ కణితి అదృశ్యమైంది

చోప్డా మిషన్ ఫీల్డ్ మహారాష్ట్రలోని ధులే జిల్లాలో ఉంది. విశ్వాసి కృష్ణ అమోల్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, అక్కడ అతని ఊపిరితిత్తులలో క్యాన్సర్ కణితి ఉన్నట్లు నిర్ధారణ అయింది. తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. అయితే, కృష్ణ దేవునియందు విశ్వాముంచి తన గ్రామానికి తిరిగి వచ్చి హృదయపూర్వకంగా ప్రార్థించడం ప్రారంభించాడు. అతని కుటుంబ సభ్యులు మరియు చర్చి కూడా అతని కోసం ప్రార్థించగా ప్రభువు కృష్ణ జీవితంలో అద్భుతం చేసాడు. మరొకసారి చెకప్ కోసం ఆసుపత్రికి తిరిగి వెళ్ళినప్పుడు, క్యాన్సర్ కణితి దాని క్యాన్సర్ స్వభావాన్ని కోల్పోయిందని మరియు కాలక్రమేణా నయం చేయబడుతుందని విని ఆశ్చర్యపోయాడు. కృష్ణ ప్రభువు పట్ల చాలా కృతజ్ఞతతో ఉన్నాడు మరియు తన జీవితంలో దేవుని మంచితనానికి సాక్ష్యమిస్తూ తన గ్రామంలోని చాలా మందికి తన సాక్ష్యాన్ని పంచుకున్నాడు.

## అక్టోబర్ 12 శనివారం

**పుట్టిన రోజు**

జి. సొన్ను సింగ్సన్

## జామ

**మున్నా మోహిందీయార్ & సుమితాదాస్**

13 గ్రామాలలో దాదాపు 2560 మంది సువార్త ప్రకటింపబడింది. జీసస్ ఫిల్మ్ 5 చోట్ల ప్రదర్శించబడింది. ప్రార్థనల ద్వారా దురాత్మబారి నుండి మహిమా సోరెన్ విడుదల పొందింది. వాహన ప్రమాదం నుండి నికోలస్ హన్స్‌డాక్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తీవ్రమైన కామెర్లు నుండి కోలుకుంటున్న రాహుల్ డూడూను బట్టి. కాళ్ల వాపు కారణంగా నడవలేకపోయిన సుబోడు సోరెన్‌కి ప్రభువు దయతో వైద్యం పొంది నడవడం ప్రారంభించాడు.

క్యాన్సర్ నుండి తలా మరాండి, ఆంటోనీ సోరన్ కాలులో ఫ్రాక్చర్ నుండి మరియు కాన్సాయ్ మరాండి కంటిచూపు సమస్యతో బాధపడుతున్నారు. మంత్రవిద్యను ప్రయోగించే లుఖిరాం పశ్చాత్తాపం  కొరకు. మంకా గ్రామంలో సువార్తను వ్యతిరేకించిన మిసిల్ మరాండి పశ్చాత్తాపం కోసం. ప్రణాళికాబద్ధంగా జరగబోయే చర్చి పెద్దల శిక్షణా సమావేశం మరియు విశ్వాసుల ఆత్మీయ సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడాలి.

## మాల్టో యూత్ మినిస్ట్రీ

**గాడ్విన్ కిరుబాకరన్ & ప్రభా కమలి**

యువజన సమావేశంలో పాల్గొనడానికి దాదాపు 49 ఇళ్లకు వ్యక్తిగత సందర్శించి యువతను ఆహ్వానించగలిగాము. 5 చోట్ల చర్చిల పునరుద్ధరణ కోసం ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. దేవుని దయతో యువత ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం బైబిల్ అధ్యయన బృందాలు నిర్వహించబడ్డాయి. యువకుల కోసం 9 చోట్ల, యువతుల కోసం 5 చోట్ల ప్రార్థన బృందాలు ఏర్పాటు చేయగలిగాము.

సుమారు 20 సం॥రాల క్రితం స్థాపించబడిన మరి యు ఆధ్యాత్మికంగా ఎటువంటి పురోగతి సాధించని చర్చిని బలోపేతం చేయునట్లు వాలంటీర్లు ముందుకు వచ్చునట్లు. ఈ యువజన సంఘాలు చేస్తున్న ప్రార్థనలు మరియు ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. ఈ యువకులకు చర్చి పెద్దలు మరియు సంఘ సభ్యులు అందించాల్సిన మంచి సహకారం కోసం. వాలంటీర్లు పరిచర్యలో సహాయం చేయడానికి మరియు నమ్మకంగా ఉండటానికి. పరిచర్యకై వీరు మంచి షార్ట్ ఫిల్మ్‌లు, స్కిట్‌లు మరియు పాటలను మంచిగా తయారుచేసుకునేటట్లు

అక్టోబర్
13
ఆదివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అనుష్ పీటర్ జెబరాజ్, శ్రీమతి దెబొరా విజయ రాణి ఎడ్వర్డ్

## పకురియా

### ఇమ్మాన్యుయేల్ ముర్ము & నీలా హన్స్దా

17 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. జీసస్ ఫిల్మ్ 4 గ్రామాల్లో ప్రదర్శించారు. దాదాపు 1200 మంది ప్రజలు సువార్తను మొదటిసారిగా విన్నారు. వారిలో 13 మంది యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. మూర్ఛ వ్యాధి నుండి ప్రదీప్ మారయ్య పొందిన వైద్యం కోసం. ప్రభువు తగినంత వర్షపాతం అనుగ్రహించాడు.

తాల్తలి గ్రామానికి చెందిన సుందరి మానసిక కుంగుబాటు నుండి స్వస్థత కోసం. ఎడమవైపు పక్షవాతంతో బాధపడుతున్న బోగన్ హన్స్దక్ వైద్యం పొందేందుకు. దేవుని దయతో 2 ఏళ్ల ఇలియాస్ గుండెలో రంధ్రం నయం కావడానికి. ఓరల్ క్యాన్సర్‌తో ఆసుపత్రిలో చేరి న కృష్ణ హన్స్దక్ వైద్యం పొందేందుకు. సుర్జాడి గ్రామంలో ఆరాధన కార్యక్రమాలు జరగకుండా అడ్డుకున్న హంసధ. పంట భూములకు తగినంత వర్షాలు కొరకు. స్థానిక సువార్తికులు మరియు చర్చి పెద్దలు తన రాజ్య విస్తరణలో శక్తివంతంగా ఉపయోగించుకోవడానికి ప్రభువు హస్తం కోసం.

## మాండ్రో భాగ్య హోం

### హిజం కెన్నెడీ సింగ్ & హోజం లింతోబి చాను

7 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు 17 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కతిగర్ మరియు మణిహరి గ్రామాలలో స్కిట్స్ ద్వారా సువార్త ప్రకటించబడింది. పుల్కుమారి మరియు తోడోపాడో పాము కాటు నుండి రక్షించబడ్డారు. పక్షవాతం నుండి శాంసన్ హెంబ్రోమ్, మూర్ఛ నుండి జాలీ సోరెన్ మరియు ఛాతీ నొప్పి నుండి రంజిత్ ముర్ము ప్రార్థనల ద్వారా స్వస్థతను పొందుకున్నారు. హోం లోని పిల్లలకు మంచి ఆరోగ్యం మరియు ప్రయాణాలలో రక్షణ కొరకు.

పాలజోర్ మరియు మహి గ్రామాలలో చర్చి నిర్మాణం పూర్తి కావడానికి. నిర్దిష్ట ఉద్యమాల వల్ల విశ్వాసులకు ఎదురయ్యే మతపరమైన అడ్డంకులు అధిగమించడానికి మరియు వారు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. రాంపుని, బోర్డోలా, తియార మరియు సిమారా గ్రామాలలో చర్చి నిర్మాణానికి స్థలాలను సేకరించడం కోసం. దేవుని దయతో ప్రమోద్ హెంబ్రోమ్ మరియు రవీంద్ర మానసిక కుంగుబాటు నుండి మరియు హెలాబోన్ మాఝి గర్భాశయంలోని క్యాన్సర్ నుండి కోలుకోవడం కోసం. సబెస్టిన్, సిల్వానస్ మరియు ఇతర విద్యార్థులు తమ 10 వ తరగతి పరీక్షలకు మంచిగా సిద్ధపడి వ్రాయునట్లు. అమిత్ మరాండీ, గ్లాడ్‌సన్ ముర్ము మరియు రాజేష్ బాస్కే త్వరగా ఇంటికి తిరిగి వచ్చునట్లు.

## అక్టోబర్ 14 సోమవారం

### భగయ

**జెబకుమార్ పెరియసామి & పొన్‌లత**

పూధాల గ్రామానికి చెందిన 4 గురు వ్యక్తులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. విశ్వాసులకు నిర్వహించిన 3 రోజుల ఉపవాస ప్రార్థన ఆశీర్వాదకరంగా జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూధాల గ్రామంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి విశ్వాసులు దేశం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహిళా సమ్మేళనం మరియు యువజన శిబిరంలో 50 మంది మహిళలు మరియు 25 మంది యువకులు పాల్గొన్నారు.

పుధాల గ్రామంలో పరిచర్యను మరియు విశ్వాసులను వ్యతిరేకించే మునిలాల్, రాజీ, దశరథ్, జెగదేష్, శంకర్, రఘునాథ్, మగేష్, కట్టువ, నిహారిక, సునీల్, పప్పు లక్డా యొక్క పశ్చాత్తాపం మరియు మారుమనస్సు కోసం. ధైంతల్లా గ్రామంలో ప్రభువు నందు విశ్వాసం నుండి కొంతమంది స్థానిక సువార్తికులు మరియు విశ్వాసులు వెనుకకు తిరిగారు. వారు తమ తప్పును తెలుసుకునేలా. అల్బత్ గుజార్ మరియు మీనా లక్డా కుటుంబాలను ప్రభువు తాకడం కోసం. మసూరియా గ్రామంలో చర్చి నిర్మాణం వేగవంతమగునట్లు.

### బోడువా హోం

**సోన్సు సింగ్సన్ & టింగ్నీనెంగ్**

విద్యార్థులు తమ మొదటి టర్మ్ పరీక్షను మంచిగా రాశారు. పరీక్ష సమయంలో తీవ్ర జ్వరంతో బాధపడుతున్న విద్యార్థి కుయిబో ప్రభువు సహాయంతో కోలుకుని పరీక్ష రాశాడు. విద్యార్థులు రోజూ 6 కిలోమీటర్లు నడిచి పాఠశాలకు వెళ్లేలా దేవుడు సహాయం చేస్తున్నాడు.

వైద్య చికిత్స కోసం స్వగ్రామాలకు వెళ్లిన దేవా, కుయెప్యా మరియు రోహిత్ హాస్టల్‌కు తిరిగి రావాలని మరియు ఆరోగ్యంగా ఉండాలని. హోం కు నిరంతర విద్యుత్ సరఫరా కోసం. గజ్జితో బాధపడుతున్న విశాల్, శైలేష్‌లు కోలుకోవాలని, ఇతర విద్యార్థులకు ఇది సోకకుండా ఉండేందుకు.

## మహారాష్ట్రలో దేవుడు అద్భుతం చేశాడు

మహారాష్ట్రలోని బోరాడి ఫీల్డ్‌లోని చక్రిపాడ గ్రామానికి చెందిన పాయల్ బానే అనే విశ్వాసి ఏ పని ప్రారంభించినా ముందుగా ప్రార్థన చేసే అలవాటు ఉంది. వర్షాకాలం తర్వాత, ఆమె కుటుంబం వ్యవసాయం కోసం నాసిక్‌కు వలస వచ్చింది. ఎనిమిది నెలల గర్భవతియైన పాయల్ తన కుటుంబంతో కలిసి పనికి వెళ్ళింది, అయితే కొద్దిసేపటికే తీవ్రమైన కడుపు నొప్పిని ఎదుర్కొంది. సాధారణ ప్రసవం జరుగుతుందని ఆశించిన ఆమె సమీపంలోని ఆసుపత్రిని సందర్శించగా, అక్కడ వైద్యుడు మూడు రోజుల క్రితమే పాప చనిపోయిందని తెలిపారు. వెంటనే శస్త్ర చికిత్స నిమిత్తం ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె బతికే అవకాశం లేదని వైద్యులు హెచ్చరించడంతో ఆపరేషన్‌కు ముందు కుటుంబ సభ్యులు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేయగా ప్రభువు అద్భుతం చేసాడు! పాయల్ రక్షించబడింది.

## అక్టోబర్ 15 మంగళవారం

**పుట్టిన రోజు**

బాగి సతీష్

## చోటాఘుగిరి

**శాంతకుమార్ సుధాహరన్ & ఫ్లోరెన్స్**

మూడు రోజుల ఆధ్యాత్మిక శిబిరం మరియు స్థానిక సువార్తికుల కుటుంబాల కోసం ప్రత్యేక సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. 5గురు కొత్త మిషనరీలు మరియు 10 కుటుంబాలకు నిర్వహించిన శిబిరంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వర్షాకాలంలో మంచి వర్షాలు కురిశాయి. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల నుండి దేవుడు విశ్వాసులను మరియు మిషనరీలను రక్షించాడు.

పశ్చిమ సంతాల్‌లోని మిషనరీల శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడాలని. మూడు రోజుల ఉపవాస ప్రార్థన అన్ని మిషనరీ కుటుంబాలకు మరియు స్థానిక సువార్తికుల కోసం ఒక ఆశీర్వాదంగా ఉండాలి. ప్లాన్ చేయబడిన యువజన శిబిరం మరియు చిన్న ప్రార్థన సమూహాల నాయకులు ప్రయోజనం పొందేందుకు. వాహన ప్రమాదంలో కాలు విరిగిన చర్చి పెద్ద డేవిడ్ మరాండి త్వరగా కోలుకోవడం కోసం. మహారాష్ట్రలో పరిచర్య చేస్తున్న ఈ ఫీల్డ్‌కు చెందిన మిషనరీ శాంతికి సరైన జీవిత భాగస్వామి కొరకు.

## బర్వ్హార్వా పత్నా చిల్డ్రన్ హోం

**పీటర్ ప్రభాకరన్. & పి విమల**

3 వ్యక్తులు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు. మూడు రోజుల ఉపవాస ప్రార్థనలో 60 మంది పాల్గొని దేశం కోసం ప్రార్థించారు. పరిచర్య తర్వాత మరియం కిస్కు తిరిగి వస్తున్న ఆటో రిక్షా బోల్తా పడినప్పుడు దేవుడు వారి ప్రాణాలను కాపాడాడు. విషపూరిత పాము కాటుకు గురైనప్పటికీ గోమల్ ముర్ము మరియు ఎస్తేర్‌లను దేవుడు రక్షించాడు. మంచి వర్షాలు కురిసినందుకు గ్రామంలోని ప్రజలు ప్రభువును స్తుతించారు.

చర్చిని విభజించడానికి ప్రయత్నించిన సక్నెల్ ముర్ము పశ్చాత్తాపం కోసం. సువార్తకు ఆదరణ తక్కువగా ఉన్న సురేంగా మరియు కేస్రో గ్రామాలలో సువార్తకు తెరవబడిన తలుపు కోసం. నర్సింగ్ చదువుతున్న హాస్టల్ బాలికలు కోర్సును విజయవంతంగా పూర్తి చేసి మంచి ఉద్యోగాలు పొందేందుకు. అవిశ్వాసులను వివాహం చేసుకున్న విశ్వాసులు పశ్చాత్తాపం కోసం మరియు విశ్వాసంలో తిరిగి స్థిరంగా ఉండేటట్లు. చర్చి భవనాల పునరుద్ధరణ కోసం, రెవెన్యూ శాఖ నుండి అనుమతులు పొందవలసి ఉంది మరియు ఫలితంగా చాలా పాత చర్చి భవనాలు త్వరలో మరమ్మతుల చేయవలసి ఉంది.

## అక్టోబర్ 16
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి విజయరాణి రూబెన్ రవి,
ఎస్. చచావ్

## తీన్‌పహాడ్

### నెహెమ్యా & అనామిక

జార్ఖండ్ పోలీసుశాకు ఎంపికకు వికాస్ మరియు ప్రధీమా ఎంపికయ్యారు. ఒక కొత్త గ్రామం బయెల్ పహారిలో ప్రజలు సువార్తకు అనుకూలంగా స్పందిస్తున్నారు. 3 రోజుల ఉపవాస ప్రార్థనలో అనేక మంది విశ్వాసులు పాల్గొన్నారు. రాహుల్ లక్రాను ప్రార్థన ద్వారా దురాత్మ నుండి విడుదల పొందాడు.

పిల్లలు అంకిత టబ్బు మరియు నారాయణ్ మానసిక అనారోగ్యం నుండి స్వస్థత కోసం. రింకీ ముండే ప్రతి రాత్రి దుష్టశక్తుల వల్ల బాధపడుతున్నందుకు విడుదల కొరకు. మా పరిచర్యను వ్యతిరేకించే బెల్పహరి గ్రామానికి చెందిన ప్రధీర్ టబు, దిలీర్ టబు, లీనా, రాజేష్ మరియు సంజయ్‌ల పశ్చాత్తాపం కోసం. ఖేరపరా గ్రామంలో చర్చి నిర్మించేందుకు భూమిని సేకరించాలి.

## లిటిపాడ

### ఎబెనెజర్ శామ్యూల్ & మాబెల్ ఫ్లోరెన్స్

మొదటిసారిగా 7 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. కుంభర్బజ చర్చిలో యువతకు బాప్తిస్మ తరగతులు నిర్వహించబడ్డాయి మరియు యువకులు కమ్యూనియన్‌లో పాల్గొన్నారు. విశ్వాసుల ప్రార్థనల ద్వారా చర్చి పెద్ద కార్నెలియస్ విష పాము కాటుకు గురైనప్పటికీ రక్షించబడ్డాడు. అధిక రక్తపోటు మరియు పక్షవాతంతో బాధపడుతున్న పెద్ద ఎడ్వర్డ్ హెంబ్రోమ్ చర్చికి వచ్చి ప్రార్థన చేసి స్వస్థత పొందాడు.

వింత వ్యాధితో బాధపడుతున్న జమ్‌కుంధర్ గ్రామానికి చెందిన దుల్వా కిస్కో స్వస్థత కోసం. జగదేశ్వర్, సోకుల్, రాంపూర్, గొగడ, మగర్లాంగ్, కంబ్రియా మరియు కైరియా వంటి కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించడం కోసం. చర్చి పెద్దల కుటుంబ సభ్యుల సాక్ష్య జీవితం కొరకు. యువజన శిబిరం ఆశీర్వాదం కోసం. ఈ నెలలో మహిళల సమావేశం మరియు చర్చి పెద్దలకు శిక్షణ ప్రణాళిక చేయబడింది.

## హన్స్‌దిహా

### సెంథిల్ కుమార్ & ముత్తుసెల్వి

రైలు ఎక్కే సమయంలో కంగువార చర్చి విశ్వాసులు వరి బస్తాతో కిందపడినప్పుడు ప్రభువు కాపాడారు. ఆగస్టు 15న లూసియా గ్రామ చర్చి విశ్వాసులు మన దేశం పునరుజ్జీవనం కోసం ప్రార్థించారు. అన్ని అభ్యంతరాలను అధిగమించి ఛోట్కా హెంబ్రోమ్ అంత్యక్రియలు సజావుగా జరిగాయి. వైద్యులు ఆశలు వదులుకున్నప్పటికీ లూసియా గ్రామానికి చెందిన శ్రీమతి క్రమంగా కోలుకుంది.

విశ్వాసంలోకి రాని అతని కుటుంబ సభ్యుల నమ్మకమైన ప్రార్థన ద్వారా రాజేంద్ర సోరెన్ పక్షవాతం నుండి స్వస్థత కోసం. చోటా హెంబ్రోమ్ యొక్క మామగారు యేసుక్రీస్తును అంగీకరించడానికి. సర్కార్ గ్రామ ప్రజల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న మహాదేవ్ కోసం.

## అక్టోబర్ 17
### గురువారం

## మహారో

### ఇమ్మాన్యుయేల్ కార్తీ & జ్యోతి లక్ష్మి

10 గ్రామాల్లో 64 మందికి ఫాలోఅప్ మరియు సువార్త ప్రకటన జరిగింది. 5 చోట్ల రాత్రి సమావేశాలు ఆటంకం లేకుండా జరిగాయి. అనారోగ్యంతో ఉన్న మా మిషనరీ భార్య దేవుని స్వస్థతను పొందింది మరియు మిషన్ ఫీల్డ్‌కు తిరిగి వచ్చింది. దేవుడు మంగళ దేగారి కుటుంబాన్ని మరియు స్థానిక సువార్తికుడు ఆనంది భుజర్‌ను తన పరిచర్యలో వాడుకుంటున్నాడు.

మాంత్రికురాలు మహాలక్ష్మి భర్త మరియు ఆమె పిల్లలు క్రీస్తు ప్రేమను తెలుసుకోవాలి. రెండు కిడ్నీలలో మరియు గర్భాశయ సిస్ట్‌లలో రాళ్లతో బాధపడుతున్న సుందరి దేవిని దేవుడు నయం చేస్తాడు. లాల్ మోహన్, కోటో పంచు మరియు నెయ్యేని రాజు ల భూమి సమస్య పరిష్కరించబడాలి. సువార్తను ఎదిరించే స్థానిక నాయకులు బాబూలాల్, సాధు, బామై, రాజేష్, సురేంద్రనాథ్ మరియు భికారి పూజారు, మారుమనస్సు కొరకు. వెనక్కి తగ్గిన విశ్వాసులు తిరిగి విశ్వాసంలోకి రావాలని ప్రార్థిద్దాం.

## పశ్చిమ బెంగాల్

## పకువాహాట్

### రామకృష్ణ & అంజలి దేవి

20 గ్రామాల్లో వీధి సువార్త ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందించగా అందులో 85 కుటుంబాలను వ్యక్తిగతంగా కలుసుకుని యేసును పరిచయం చేశాము, 16 చోట్ల జీసస్ ఫిల్మ్ ప్రదర్శించాము. చర్చి పెద్ద సమోల్ హెంబ్రోమ్ మరణించిన సమయంలో గ్రామస్తులు అంత్యక్రియల సమయంలో ఎలాంటి సహాయం అందించలేదు, ఈ సమయంలో విశ్వాసులే ముందుకు వచ్చి సమస్తమును జరిగించారు. పహ్వా మర్డి నిద్రలో చెడు కలతో బాధపడుతుంగా ఉపవాసం మరియు ప్రార్థన ద్వారా ఆ పరిస్థితి నుండి విడుదల పొందింది.

సల్ఫోనా, ఉథర్‌కర్మ, ఒలార్డూర్ మరియు పటోదల గ్రామాల విశ్వాసులు తమ బంధువులతో సువార్త పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సం॥ము మంచి పరిచర్య కొరకు. మానిక్‌పూర్ గ్రామ చర్చి మరణించినందున విశ్వాసుల ఓదార్పు కోసం మరియు కొత్త చర్చి పెద్దను గుర్తించడం కొరకు. మహిళల సమావేశం, విబిఎస్ మరియు చిన్న ప్రార్థన సమూహాలు క్రమం తప్పకుండా నిర్వహించడానికి. విశ్వాసంలో వెనుకకు తిరిగిన సుంకి ముర్ము, సునీల్ హెంబ్రోమ్, కాలు సోరెన్, ముని సోరెన్ రాజీవ్ ముర్ము మరియు నిర్మల్‌లు యేసుక్రీస్తుపై విశ్వాసంలోకి తిరిగి రావడానికి చేయవలసి ఉంది.

## అక్టోబర్ 18 శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి సుమిత దాస్ మోహిందర్,
శ్రీధర్ మోపిదేని

### సంసి

**దీపరత్న & మిథిలేష్**

ఉద్యోగం కోసం ఢిల్లీకి వెళ్లిన జితల్ గ్రామానికి చెందిన విశ్వాసి 1 సం॥ము నుండి తప్పిపోయాడు, కానీ సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చాడు. పెమ్మాయి గ్రామానికి చెందిన పూజన్ మిశ్రా తన చివరి రోజుల్లో క్రీస్తు గురించి తెలుసుకోవాలనుకున్నాడు మరియు ప్రార్థన కోసం మిషనరీని ఆహ్వానించి దేవుని వాక్యాన్ని విన్న తర్వాత అతను మరణించాడు. ఆయన కుటుంబ సభ్యులు ఇప్పుడు చర్చి కార్యక్రమాలకు హాజరవుతున్నారు. సంతపూర్ గ్రామంలో జరిగిన సువార్త సభకు 200 మందికి పైగా క్రైస్తవేతరులు హాజరై సువార్త విన్నారు.

సువార్తను వ్యతిరేకించే ఫట్కు మరాండి, రోబీ హన్స్‌డాక్, లుకీరాం మరాండి, సంజయ్ తుడు మరియు లకన్ టుడు యొక్క పశ్చాత్తాపం కోసం. విశ్వాసుల సంఖ్య పెరగడం వల్ల స్థల కొరత ఉన్న వారి చర్చి విస్తరణ కోసం. పేట్కాడ, దయ్యదల, కమల్దాపూర్ మరియు జోత్కర్ గ్రామాలలో జరిగే సువార్త సభలు కొరకు.

### కరందిహి

**క్రైతైగిన్వైపై**

10 కొత్త గ్రామాలలో సుమారు 220 మంది ప్రజలకు సువార్త ప్రకటించబడింది. గుండార్‌గావ్ ప్రాంతంలో సువార్త ప్రకటన అనుకూల పరిస్థితులు ఉన్నాయి. జునోకటో గ్రామానికి చెందిన లోగోన్ అనే మరాలి విశ్వాసి ప్రార్థన ద్వారా మానసిక మరియు శారీరక రుగ్మతల నుండి స్వస్థత పొంది యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. దేవుడు మన స్థానిక సువార్తికుడు జెతు హెంబ్రోమ్‌ను కాలేయ సమస్య నుండి స్వస్థపరిచాడు.

నత్తినికుడు గ్రామంలో ఆరాధన మళ్లీ ప్రారంభమైంది మరియు కొత్త విశ్వాసులు దేవుని సాక్షిగా జీవించునట్లు. 17 గ్రామాలలో సువార్త పరిచర్యకై చేసే ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించునట్లు. విశ్వాసంలో వెనుకతిరిగిన లోగాన్ మరాలి, విజయ్ మర్మా, మంజు హస్త సోము, చోళన్ మరియు హబ్బన్ హస్తలు విశ్వాసంలోకి తిరిగి రావాలని. నాలుగేళ్లుగా మాట్లాడలేని, నడవలేని, కూర్చోలేని సుదీప్ మురుంగోకు దేవుడు స్వస్థత చేకూర్చునట్లు. తాలు కిస్కు, సీద్రై టుటు, మును కుషి మరియు సోప్‌బెల్ ముర్ము బహిరంగంగా తమ విశ్వాసాన్ని ప్రకటించునట్లు.

## దేవుడు అనుగ్రహించిన జ్ఞానము

రాజస్థాన్‌లోని కాజువాలా ఫీల్డ్‌కి చెందిన రాజ్‌పాల్ మరియు అతని కుమార్తె కుర్బిత్ దేవుని వాక్యాన్ని లోతుగా తెలుసుకునేట్లు విశ్వాసులను నడిపిస్తున్నారు. ఒకసారి, కొందరు వ్యక్తులు తప్పుగా లేఖనాలను బోధిస్తున్నప్పుడు, మా విశ్వాసులు వాక్య ఆధారంగా అవి ఎక్కడ వ్రాయబడ్డాయో చూపించమని ధైర్యంగా వారిని అడుగగా వారు సమాధానం చెప్పలేక వెళ్లిపోయారు. దేవుడు మనకు అందించిన వివేచన మరియు లేఖనాల జ్ఞానాన్ని బట్టి ఆయనను స్తుతిద్దాం.

## అక్టోబర్ 19 శనివారం

### పుట్టిన రోజు
శ్రీమతి హవిల పరమానంత్

# అస్సాం
## గోగాముఖ్

### డెన్సింగ్ & కవిత

4 గురు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. పలువురు చిన్నారులు విబిఎస్‌లో పాల్గొని ఆశీర్వదించబడుతున్నారు. స్ట్రోక్‌తో బాధపడుతున్న ఆల్ఫా మరియు పల్లవిన్‌లకు ప్రభువు వారి ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థతను అందించాడు. సిక్య శక్రీ గ్రామంలోని విశ్వాసులు స్వయంగా ఒక చిన్న చర్చిని నిర్మించి ప్రభువును ఆరాధిస్తున్నారు.

వన్సీరాంనక్ , భాగూర్‌గట్, పాలినబరి, పుయుందుకాసం గ్రామాలలో పరిచర్య కోసం ద్వారాలు తెరవబడునట్లు. ధన్సుక్, పితావలి, నాథుంగ్ మరియు జాయ్‌సంగ్‌లు క్రీస్తుపై తమకున్న విశ్వాసాన్ని బహిరంగపరచునట్లు. క్యాన్సర్‌తో బాధపడుతున్న పిలాస్వాల్ బెన్ వైద్యం కోసం. డిస్కు బేగం మరియు మోనికా పొత్తికడుపులో నొప్పి నుండి వైద్యం కోసం. క్యాన్సర్‌తో బాధపడుతున్న మా మిషనరీ కుమార్తె లిసా కోసం మరియు ఆమె 4వ కీమోథెరపీ చేయించుకోవడం కోసం మరియు ప్రభువు ఆమెను స్వస్థపరచునట్లు.

## గోహాల్పూర్

### నాథన్ కుమార్ & బెబర్తా నిరుపోమ

3 గురు వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. బోర్దమూలి గ్రామంలో జరిగిన విశ్వాసుల సమ్మేళనంలో 55 మంది పాల్గొన్నారు. విశ్వాసి ఫుల్ కౌర్ మరియు ఆమె కొడుకును పిడుగుపాటు నుండి దేవుడు అద్భుతంగా రక్షించాడు. బైంచోల్ డో లే తల్లిదండ్రులు ప్రభువును అంగీకరించినప్పుడు, దేవుడు పిరంజోల్ డోల్‌కు పక్షవాతం నుండి పూర్తి స్వస్థత చేకూర్చాడు. 5 చోట్ల జరిగిన రాత్రి సమావేశాలకు చాలామంది హాజరై యేసుక్రీస్తు గురించి విన్నారు.

సోరై పరి గ్రామంలో జరిగిన ఫిల్మ్ పరిచర్య కొరకు. ఎలాంటి ఆటంకాలు లేకుండా రాత్రి సమావేశాలు నిర్వహించబడాలి. చర్చి పెద్దలు సంఘానికి ఆశీర్వాదకరంగా ఉండునట్లు. పూర్ణిమ, దేబోనాథ్, రఘునాథ్ దోయి, బోడేశ్వర్ మరియు అతని భార్య యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలి.

# ఒడిశా
## తెల్కోయ్

### సుకిన్‌లాల్ & జయ

6 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ప్రభువు ఈ సీజన్‌లో మంచి వర్షాలు కురిపించాడు. మా స్థానిక సువార్తికుడు సుక్‌దేవ్ యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్ నుండి స్వస్థత పొందారు. దురాత్మబారి నుండి సుక్కర సతార్ విడుదల పొందింది.

రాబోయే మహిళా మరియు యువజన శిబిరాలు మరియు విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడాలి. జితిన్ డిప్రెషన్ నుండి బయటపడి సాధారణ స్థితికి రావడానికి. మూర్ఛ నుండి అరుణ్ ముండా వైద్యం కోసం. క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే జయపుర్ది, ధుర ముండా, శత్రు ముండా, పవన్ కిషన్ మరియు సుక్‌దేవ్ కిషన్‌లు మనసు మార్చుకోవాలి.

## అక్టోబర్ 20 ఆదివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి మార్త సోరెన్, విజిత

## కియొంజర్

### ప్రత్యూష్ నాయక్ & మారిత్తై లియోనా

43 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. కలిమడి గ్రామానికి చెందిన 2 సంవత్సరాల బాలుడు సోనా ముండా చనిపోయినట్లు ప్రకటించి గ్రామానికి తీసుకురాబడినప్పుడు, విశ్వాసులు గుమిగూడి అతని కోసం తీవ్రంగా ప్రార్థించగా ప్రభువు అతన్ని తిరిగి బ్రతికించాడు. బాల్టా గ్రామానికి చెందిన మా విశ్వాసి దాసరస ముండా సువార్తను వ్యతిరేకించే వారిచే దాడి చేయబడ్డాడు మరియు చివరకు పోలీసుల శాంతియుత జోక్యంతో రక్షించబడ్డాడు. ఒక వాహన ప్రమాదం నుండి మన విశ్వాసి పైతార్ అద్భుతంగా రక్షించబడ్డాడు.

పాంబరి గ్రామంలో ఉన్న వ్యతిరేకత తొలగిపోవాలి. విల్లి ముండా దుష్ట ఆత్మ నుండి విముక్తి పొందడం కోసం. హాండిబ్యాంక్ గ్రామంలో నిర్మిస్తున్న చర్చి వ్యతిరేక నిర్మాణం కోసం. బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న హేమల్ ముండా వైద్యం కోసం. క్రీస్తులో రాజోత్, అతి, పనమడి మరియు దిలీప్‌ల ఆధ్యాత్మిక వృద్ధి కోసం.

## జాషిపూర్

### శామ్యూల్ & హావిలా

11 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. హాదన్‌పెడ, దయారింగ్, గాంధీసన్ గ్రామాల్లో ఆరాధన బృందాన్ని ఏర్పాటు చేసేందుకు సుహృద్భావ వాతావరణం నెలకొంది. ఎన్నో ఏళ్ళుగా మంచాన పడిన షర్మ ముండా ప్రార్థనల వల్ల స్వస్థత పొందాడు. సందిక్మల గ్రామానికి చెందిన విశ్వాసి బగురాం భూముల్లో పని చేసేందుకు గ్రామస్తులు నిరాకరించినప్పుడు కూడా ప్రభువు తన దయతో పనులు సజావుగా సాగేలా చేశాడు.

మన విశ్వాసులను బెదిరించి డబ్బు వసూలు చేసే ఇతర విశ్వాసాల ప్రజల పశ్చాత్తాపం కోసం. క్రైస్తవుల ఆధీనంలో ఉన్న భూముల్లో పని చేయకూడదని బగురాం గ్రామ గ్రామస్తులు విధించిన సామాజిక నిషేధాన్ని అధిగమించాలి లేదా రద్దు చేయాలి. బసకుట్టు గ్రామస్థుల నుండి బెదిరింపుల కారణంగా చర్చికి హాజరుకావడం మానేసిన రఘు పింగ కుటుంబం కొరకు. ముఖ్యంగా పౌర్ణమి మరియు అమావాస్య సందర్భాలలో వ్యక్తమయ్యే దుష్టశక్తి నుండి శాంతి పూర్తి విముక్తి కోసం. తమ గ్రామంలో క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే ఉత్రాస్ గ్రామంలోని ప్రముఖ వ్యక్తులు పశ్చాత్తాపం కొరకు.

అక్టోబర్
21
సోమవారం

## దెంకనల్

### అశోక్ నాయక్ & సురభి నాయక్

రామ్‌కిబార్, మరార్చరా, కియోసాకి మరియు అల్లూరి అనే కొత్త గ్రామాలలో సువార్త బోధించబడింది. మోహన్ సర్దార్ దయ్యాల బారి నుండి విముక్తి పొందాడు. గణేష్ బెంగా ప్రార్థన ద్వారా పక్షవాతం నుండి కోలుకుంటున్నారు.

సువార్త కొత్తగా బోధించబడిన గ్రామాలలో ఆరాధన బృందాలు ప్రారంభించబడాలి. ప్రమాదంలో గాయపడిన లక్ష్మా హెంబ్రోమ్, ధర్మేశ్వర్‌లు త్వరగా కోలుకోవాలి. సురబర్ధి, మోహన్, మంజు మరియు జిత్ర ప్రభువుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవాలి.

## రాయ్‌రంగ్‌పూర్

### కూన చంద్ర పైక్ & కృతాంజలి పైక్

6 మంది వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. గుండె శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన గాబ్రియేల్ స్వస్థత పొంది దేవుణ్ణి కీర్తిస్తూ ఇంటికి తిరిగి వచ్చాడు. నిరంతర ప్రార్థనల కారణంగా దురాత్మ నుండి విముక్తి పొందిన సుక్లాల్. అకస్మాత్తుగా మూర్ఛపోయిన రాణిబర్తి విశ్వాసులు చేసిన ప్రార్థనలకు ప్రతిస్పందనగా పునరుద్ధరించబడింది. ఎన్నో ఏళ్లుగా మంచాన పడిన పూనమ్‌పూర్తి దేవుడి దయతో వైద్యం పొందింది.

చర్చి ఎల్డర్స్ ట్రైనింగ్ మీట్, యూత్ క్యాంప్, లేడీస్ మీట్ మరియు బిలీవర్స్ సోల్ విన్నింగ్ క్యాంప్ వంటి ప్రణాళికాబద్ధమైన ఈవెంట్‌లు విజయవంతంగా నిర్వహించబడాలి. పక్షవాతంతో బాధపడుతున్న అమేంద్ర, బగత్‌సింగ్‌ల వైద్యం కోసం. బాగికాత్రికి కాళ్ళవాపు నుండి స్వస్థత కొరకు. 6 కుటుంబాలు తమ జీవితాల్లో ఆశీర్వాదం పొందేందుకు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోడానికి.

## జగన్నాథపూర్

### బసుదేయో మాల్టో & బసంతి మాల్టో, సురేష్ మాల్టో, అబిరహం ఎస్ & ఆలిస్ షీబా

21 మంది వ్యక్తులు విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో ప్రభువైన యేసుక్రీస్తును తమ జీవితాల్లోకి అంగీకరించారు. సుమారు 28 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. రెండు రోజుల ఉపవాస ప్రార్థన నిర్వహించబడింది మరియు అనేక మంది విశ్వాసులు మరియు స్థానిక సువార్తికులు పాల్గొన్నారు. మహిళల సమావేశం, యువజన సమావేశం మరియు చర్చి పెద్దల శిక్షణా సమావేశాలను విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

రెబెల్డోవా, పురుసాయి, మహాసిత్తై గ్రామాలలో నిర్వహించబడే ప్రణాళికాబద్ధమైన సువార్త ప్రచార కార్యక్రమాలు విజయవంతం కావడానికి. పందిపాడు గ్రామంలో విశ్వాసుల శిబిరం, పరంజాడ గ్రామంలో చర్చి పెద్దల శిబిరం, బజకుట్ట గ్రామంలో యువజన శిబిరం, ఆత్మ విజేతల శిబిరం విజయవంతంగా నిర్వహించాలి.

## అక్టోబర్ 22 మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి జెబరాణి అజర్యా రాజ్‌కుమార్,

శ్రీమతి మరిత్రై లియోనా ప్రత్యూష్

టిబి సోకిన సుమ్రు పింగు వైద్యం కోసం.

# గుజరాత్

## ఝులోద్

### కుమార్ పాల్ & అముత

కుంధి మరియు మధాని గ్రామాలకు చెందిన కాలిబెన్ మరియు దినేష్ దురాత్మ నుండి విడుదల పొందారు. కొడియా గ్రామంలోని సూర్పాల్ ఇంట్లో నివాసముంటున్న ఓ పాము నుండి ప్రభువు కాపాడారు మరియు దానిని చంపివేశారు. లంగాండ గ్రామానికి చెందిన విశ్వాసులు వినోద్ - లీల మధ్య సమస్య శాంతియుతంగా పరిష్కారమైంది. చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కలియా గ్రామానికి చెందిన మదన్ నిరంతర ప్రార్థనల కారణంగా ఇప్పుడు తన పనికి వెళ్లగలిగాడు.

కుంధి గ్రామానికి చెందిన వూజాబాయి పక్షవాతంతో బాధపడుతూ మరియు మానసిక అసమతుల్యతతో బాధపడుతున్న ఆమె కుమార్తె స్వస్థత కోసం. సాధ్యమైన అన్ని మార్గాలను ప్రయత్నించారు మరియు ఇప్పుడు ప్రార్థన కోసం చర్చికి వచ్చారు. శారద మానసిక కుంగుబాటుతో పోరాడుతున్నందుకు ఆమె అత్తగారిచే ఇంటి నుండి వెళ్లగొట్టబడి, చర్చిలో ఆశ్రయం పొందుతోంది. అకస్మాత్తుగా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన జలంధర్‌కు చెందిన కాళియాబాయి వైద్యం కోసం.

## నస్వాది

### హెన్రీ సొలొమన్ జి & ఏంజెల్ జెబా ఎస్

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన జలంధర్‌లోని సుక్లాబాయి మరియు అతని కుటుంబాన్ని బట్టి. వియావత్, సర్వర గ్రామాల్లో నిర్వహించిన ప్రేయర్ వాక్ ప్రశాంతంగా సాగింది. బీల్ గ్రామంలో నిర్వహించిన యువభేరిలో 250 మంది యువకులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. దుండా, కన్యారియా గ్రామాల్లో కొత్త ఆరాధన కేంద్రాలను నెలకొల్పగలిగాం.

రాబోయే పిల్లల శిబిరం మరియు వయోజన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడాలని. బీల్ గ్రామంలోని యువత కోసం ఒకరోజు ఉపవాస ప్రార్థన తప్పనిసరిగా ఫలవంతం కావాలి మరియు ఇతరుల కోసం ప్రార్థించాలనే వారి విశ్వాసాన్ని మరియు ఉత్సాహాన్ని పెంపొందించుకోవాలి. 5గురు క్రీస్తుపై విశ్వాసం ఉంచిన కేస్వాడి గ్రామానికి చెందిన మనీషా మరియు ఆమె కుటుంబ సభ్యుల పై ప్రభువు ఆశీర్వాదం కోసం. జంధర్ మరియు అంబా గ్రామాలలో ఆరాధన బృందాలు ఏర్పడ్డాయి.

అక్టోబర్ 23 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి జయంతి గ్రేస్ జెబకుమార్

## సూరత్

### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

యువత, మహిళలకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించగలిగాం. అలుభాయ్ ప్రార్థనల కారణంగా మంచి ఉద్యోగం సంపాదించాడు. చాలా సంవత్సరాల నిరీక్షణ తర్వాత ప్రభువు ఆశాకు బిడ్డను అనుగ్రహించాడు. ప్రీతి పవార్ కుమారుడు 12 వ తరగతి పరీక్షల్లో మంచి స్కోర్ సాధించాడు. పరిచర్యలో స్వచ్ఛంద సేవకుడైన థామస్ తన ఉద్యోగాన్ని పోగొట్టుకున్నప్పుడు, అతని విశ్వాసానికి ప్రతిఫలంగా ప్రభువు అతనికి మరొక పనిని అనుగ్రహించాడు.

ప్రార్థనా సమావేశానికి తన ఇంటి తలుపులు తెరిచినందున హేమా బెన్ పొరుగున ఉన్న సంగీతా బెన్ ఆమెతో మాట్లాడడం మానేవేసింది. ప్రభువు ఆమె హృదయాన్ని తాకి, మార్చునట్లు. కంటి జబ్బుతో బాధపడుతున్న నిషా కోల్కోవడానికి. పని కొరకు సూరత్‌కు వలస వెళ్లిన దుర్గా బెన్‌కు దుష్టశక్తి నుండి విముక్తి కొరకు. ప్రణాళికాబద్ధమైన మహిళలు మరియు వృద్ధుల సమావేశం విజయవంతంగా నిర్వహించబడాలి.

## విజయనగర్

### విజయ్‌కుమార్ కె & సుశీల

దేవుని దయతో ప్రసవంలో సమస్యలు తలెత్తినప్పటికీ సురక్షితమైన ప్రసవం అయిన దినేష్ భార్యను బట్టి. పాఠశాలకు వెళ్లకుండా దొంగతనాలకు పాల్పడే దినేష్ కుమారుడు యువరాజ్ కోసం, అతని తల్లిదండ్రుల హృదయపూర్వక మరియు కన్నీటి ప్రార్థనలతో చర్చికి హాజరై కొత్త వ్యక్తిగా రూపాంతరం చెందాడు. గొంతు వాపుతో బాధపడుతున్న నైనా అద్భుత వైద్యం పొందింది. తరచు ఎక్కిళ్లు వస్తూ, మందు దొరక్క చాలా బాధపడ్డ అరుణ్ ప్రభువు దగ్గర స్వస్థత పొందాడు.

తన కడుపులో ఉన్న శిశువు తలక్రిందులుగా ఉందని తెలుసుకున్న తర్వాత నిరాశకు గురైన ఆశా దేవుని దయతో సురక్షితమైన ప్రసవం జరగాలని. పీడకలలతో సతమతమై నిద్రపోలేని నాకూబాయికి విడుదల కొరకు. రాకేష్, జితేందర్, రమేష్, షిబుల్, ప్రతాప్ మరియు సంజయ్ నిర్ణీత సమయంలో క్రీస్తుపై తమ విశ్వాసాన్ని తెలియజేసేందుకు.

## అక్టోబర్ 24 గురువారం

### పుట్టిన రోజు
శ్రీమతి బ్యూలా జెబకుమారి బర్నబాస్,
శ్రీమతి చిత మణి కిస్కు

## చోరంబ

### పుష్పరాజ్ & జోతి నిర్మల

షాల గ్రామానికి చెందిన కిరణ్ దుష్టశక్తుల దాడి కారణంగా 7 సంవత్సరాల వరకు మాట్లాడలేకపోయాడు, ఇప్పుడు పిల్లవాడు చిన్నగా ప్రార్థనలు ప్రారంభించాడు. కస్వాల్ గ్రామానికి చెందిన పతి దేవల్ విద్యుత్ షాక్ నుండి దేవుడు రక్షించబడ్డాడు. హిందూపూర్ గ్రామానికి చెందిన కమదతీబాయి మాట్లాడలేకపోతున్న పరిస్థితుల్లో చర్చికి వచ్చి ప్రార్థించినప్పుడు ఆమె స్వస్థతను పొందుకుంది. చాలా ఏళ్లుగా సంతానం లేని దిన్ కే భాయ్ కవల పిల్లలతో ఆశీర్వదించబడ్డారు.

స్వామి మహారాజ్ మరియు సహారా గ్రామాలలో రాత్రి సమావేశాలు త్వరగా ప్రారంభం కావడానికి. 10వ తరగతి చదువుతున్న లుకేమియాతో బాధపడుతున్న అరవింద్ వైద్యం కోసం. మియన్‌వాడి, కడోత్ గ్రామాల ప్రజలు క్రైస్తవ సమావేశాలకు హాజరుకావడం లేదు. వరౌలీ ప్రాంతంలో సువార్త తెరిచిన తలుపు కోసం. గ్రామంలో చర్చి నిర్మాణం కొరకు.

## దాద్రా నగర్ హవేలి

## ఖాన్వేల్

### అరుల్ అసీర్ & సుగుణ

ఉమర్వాణి గ్రామానికి చెందిన మా విశ్వాసి రోహిణి ప్రార్థనలకు సమాధానంగా ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉద్యోగం సంపాదించింది. కొన్నేళ్లుగా కాలు వాపుతో బాధపడుతున్న కిన్నోరి గ్రామానికి చెందిన మీనా బెన్‌కు వైద్యం అందింది. స్నానానికి వెళ్లి నదిలో కొట్టుకుపోయిన సిక్కాల్డా గ్రామానికి చెందిన మీనాక్షి అద్భుతంగా రక్షించబడింది. కిరణ్‌బాయి పని నుండి తిరిగి వస్తూ వాహన ప్రమాదానికి గురైనప్పుడు ప్రభువు కాపాడారు. ప్రమాదవశాత్తూ పాముపై కాల ుపెట్టినప్పుడు పాము కాటు నుండి తప్పించుకున్న థాక్లూ బెన్ మరియు సన్ని బెన్‌ను బట్టి.

మధుపోన్ గ్రామానికి చెందిన నిర్మల బెన్ నరాల బలహీనత నుండి కోలుకోవాలని. ఉమర్వాణి గ్రామంలో యువజన శిబిరంలో పాల్గొనేందుకు అనేకమంది యువకులు వచ్చునట్లు. శరీరమంతా కురుపులతో బాధపడుతున్న సిల్ది గ్రామానికి చెందిన సత్నాం స్వస్థత కొరకు. విలాస్ మరి యు లక్ష్మణ్ తమ భార్యలను గృహహింసలకు గురిచేయడం మానేసి వారి కుటుంబాల్లో శాంతి నెలకొనాలని. కిడ్నీ వ్యాధి నుండి అరవింద్ బాయి మరియు అప్పాజీ బాయిల వైద్యం కోసం.

## అక్టోబర్ 25 శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి ప్రేమ రాజదురై

# మహారాష్ట్ర

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

5 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు వారి పాత పాపపు జీవితాలను విడిచిపెట్టారు. తలసరి గ్రామంలో ప్రతి నెల నిర్వహించే ఉపవాస ప్రార్థనకు చాలా మంది వచ్చి హాజరవుతున్నారు. వంగన్ మరియు జెన్ గ్రామాలలో నిర్వహించిన విశ్వాసుల ఆధ్యాత్మిక శిబిరంలో చాలామంది విశ్వాసులు మరియు అవిశ్వాసులు కూడా పాల్గొన్నారు. చాలా మంది విశ్వాసులు 2 రోజుల సోల్ విజేతల శిబిరం మరియు చర్చి పెద్దల శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు.

కొలనపాడు గ్రామంలోని 5 కుటుంబాలు తమ అన్ని అడ్డంకులను అధిగమించి, బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవాలని. సాల్నీ మరియు కంజాట్ గ్రామంలోని వెనుకబడిన విశ్వాసులు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. ప్రతి చర్చిలో మహిళా ప్రార్థన బృందాన్ని ప్రారంభించేందుకు తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించడం కోసం. ప్రార్థన సమూహాలలో ఇతర మహిళలను నడిపించడానికి ప్రభువు మహిళలను నాయకత్వ స్థానాలకు పెంచడానికి.

## అక్కల్కువ

### జగ్మోహన్ సింగ్ & స్వాతి శర్మ

8 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య మరియు 60 మందికి సువార్త క్రటన జరిగింది. 26 మంది విశ్వాసులు 3 రోజుల ఉపవాస ప్రార్థనకు హాజరయ్యారు మరియు దేశం కొరకు ప్రార్థించారు. మోరెన్బా గ్రామంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభమైంది.

ఇటీవల మరణించిన సునీల్ యొక్క కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. తీవ్రమైన ఛాతీ నొప్పితో బాధపడుతున్న సునంద వైద్యం కోసం. సుగన్య కిడ్నీ స్టోన్ సమస్య నుండి కోలుకోవడానికి. దీర్ఘకాలిక జ్వరంతో బాధపడుతున్న ఉష వైద్యం కోసం.

## చాలీస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

4 చర్చిలలో ఒక రోజు ఉపవాస ప్రార్థనలో విశ్వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రార్థనల ద్వారా పండోర గ్రామానికి చెందిన జులాల్ కాలేయం మరియు మూత్రపిండాలకు సంబంధించిన సమస్యల నుండి కోలుకున్నారు. తంకర్‌వాడి మరియు సాతానా గ్రామాలకు చెందిన దీపక్ మరియు సరళలు దుష్టశక్తుల నుండి విముక్తి పొందారు. శారీరక రుగ్మతల కారణంగా నడవలేని రూత్ కోలుకుని ప్రార్థనల ద్వారా నడవడం ప్రారంభించింది.

సుభాష్ సిరాడి మానసిక కుంగుబాటు నుండి కోలుకోవాలని. పట్రాట్, నాథత్ గ్రామాలకు చెందిన ఆనంద్, జ్యోతి పక్షవాతం నుంచి వైద్యం పొందేందుకు. నానాభాయ్ వెన్నెముక సమస్య నుండి వైద్యం పొందడానికి. ఈ నెలలో నిర్వహించే యువజన శిబిరం మహిళా సమ్మేళనం మరియు వృద్ధుల శిక్షణ విజయవంతం కోసం.

అక్టోబర్ 26 శనివారం

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

కందభాని గ్రామాలలో జరిగిన ఫాలోఅప్ పరిచర్య సందర్భంగా పార్సిపద మరియు జురాబానీలలో 175 మంది వ్యక్తులను వ్యక్తిగతంగా కలిసి వారి కోసం ప్రార్థనలు చేశాము. సిచాపాని గ్రామంలో జరిగిన భజన కార్యక్రమంలో దాదాపు 500 మంది ప్రజలు సువార్త విన్నారు. విశ్వాసులు కొరకు ప్రత్యేక కూడికలు ఎంతో ఆశీర్వాదకరంగా జరిగాయి. బ్బోరేడి చర్చిలో సోల్ విన్నర్స్ క్యాంప్ నిర్వహించారు.

పూడికి గ్రామానికి చెందిన 3 ఏళ్ల బాలుడు ప్రియన్ క్యాన్సర్ నుండి వైద్యం కోసం. మానసిక కుంగుబాటుకు గురైన చందుసూర్య గ్రామానికి చెందిన హరియా, చంతమ్మల వైద్యం కోసం. తపస్య గ్రామానికి చెందిన మధుభాయ్ కాళ్లలో దీర్ఘకాలిక పుండు నయం కోసం. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉమర్దా వద్ద చర్చి నిర్మాణం కోసం. రాబోయే నెలల్లో సువార్త ప్రకటించడానికి గ్రామాల్లో తెరిచిన తలుపు కోసం.

## మషావద్ తలోడా బాయ్స్ హాస్టల్

### భరణిధరన్ & సెల్వరాణి

ఇద్దరు వ్యక్తులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. పూరిమల్, కందర్సికి గ్రామాల్లో ఆరాధన బృందాలు ప్రారంభించారు. తరవ గ్రామంలో సువార్త ప్రకటించబడింది. అంబాపానీ గ్రామంలో మూడు రోజుల ఉపవాస ప్రార్థనకు 40 మంది హాజరయ్యారు.

శరీరమంతా దురదతో బాధపడుతున్న కందికల్ బాబా స్వస్థత మరియు రక్షణ కోసం. పూరి మల్ చర్చిలో ఆరాధనకు కొత్తగా హాజరవుతున్న చంద్ర సింగ్ శరీరంలోని వివిధ భాగాలలో వివిధ వ్యాధులతో బాధపడుతూ వైద్యం కోసం. ప్రణాళిక చేయబడిన మహిళల సమావేశాన్ని విజయవంతం చేయడం కోసం. విశ్వాసుల పొలాల్లో మంచి దిగుబడి కోసం.

## సిగ్గుపడనకర్రలేదు

మహారాష్ట్రలోని జవహర్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన మాధవీరా గ్రామంలో సురేష్ రావత్ మంచి విశ్వాసి. కుటుంబ పోషణ కోసం గ్రామంలో చిన్న దుకాణం పెట్టుకున్నాడు. అతను తన దుకాణం కోసం వస్తువులను కాన్వెల్ అనే పెద్ద పట్టణం నుండి టోకుగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు, తద్వారా అతను దానిని రిటైల్‌లో తక్కువ ధరలకు గ్రామస్తులకు విక్రయించి లాభం పొందగలడు. అతని క్రైస్తవ విశ్వాసం గ్రామ దేవతల కోసం విరాళం ఇవ్వడానికి నిరాకరించడం వల్ల, వాణిజ్య వ్యాపారం కోసం పెద్ద పికప్ వ్యాన్‌లను నడిపే ఇతర వ్యక్తులు అతని సరుకులను అప్‌లోడ్ చేయడానికి నిరాకరించారు. తన ద్విచక్ర వాహనంలో ఎక్కువ దూరాలకు సరుకులు రవాణా చేయడం కష్టం కాబట్టి నిరుత్సాహపడిన సురేష్ ప్రార్థించగా అతని ప్రార్థనకు జవాబుగా సొంత జీపు కొనడానికి ప్రభువు సహాయం చేశారు. ప్రస్తుతం అతని జీప్ తన వస్తువులను రవాణా చేయడమే కాకుండా గ్రామస్తుల ఆదరాభిమానాలను సంపాదించడానికి ప్రజలను రవాణా చేయడానికి కూడా ఉపయోగించబడుతుంది. ప్రభువు తన బిడ్డను అవమానానికి గురి చేయనివ్వలేదు, కానీ అతన్ని చాలా మందికి ఆశీర్వాదంగా చేశాడు.

## అక్టోబర్ 27
ఆదివారం

### పెయింట్

**అలెక్స్ ప్రభు & ప్రియాహెత్జీ**

హెడ్‌పడ గ్రామంలో తమ విశ్వాసాన్ని ప్రకటించిన 8 మంది ప్రజలు. మూడు రోజుల పాటు జరిగిన ఉపవాస ప్రార్థనలో 180 మంది పాల్గొని దేశం కోసం ప్రార్థనలు చేశారు. పెద గ్రామంలోనే రెండు సువార్త సంఘాలు ఏర్పడ్డాయి. సపర్ణ, వంకని గ్రామాల్లో కొత్త ఆరాధన బృందాలు ప్రారంభమయ్యాయి. నడవలేని స్థితిలో ఉన్న హౌసా అనే బాలుడిని ప్రభువు స్వస్థపరిచారు. పాము కాటు నుండి బరుదా మరియు సంగీతను, తేలు కాటు నుండి రామ్‌జీని ప్రభువు రక్షించారు. సురేష్ కిడ్నీ స్టోన్ సమస్య నుండి ఉపశమనం కొరకు. తరచు గర్భస్రావాలకు గురై ప్రస్తుతం గర్భం దాల్చిన కోసు కొరకు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న నూతన్, పక్షవాతం కారణంగా పాదాల వాపుతో బాధపడుతున్న రఘునాథ్ పూర్తిగా కోలుకోవడానికి. దేవుడు హేమత్‌ను దురాత్మ నుండి విడిపించునట్లు. వెన్నెముక ఫ్రాక్చర్ కారణంగా నడుము కింద పక్షవాతానికి గురైన 21 ఏళ్ల పెలారామోక్ స్వస్థత కొరకు. రంజనకు సుఖప్రసవం మరియు బిడ్డ క్షేమం కొరకు. కంసేత్ మరియు దేవదొంగరా దాఖలు చేసిన కోర్టు కేసులో న్యాయం పొందేందుకు.

# కర్ణాటక

### ముండగోడ్

**నరేంద్ర కుమార్**

ఉద్యోగం కోసం మనోజ్ ప్రార్థనలో తీవ్రంగా కోరి నప్పుడు, ప్రభువు అతని అభ్యర్థనను మన్నించాడు. నాలుగు సంవత్సరాలుగా జ్వరం మరియు బలహీనతతో బాధపడుతూ, చర్చికి వచ్చి ప్రార్థన ప్రారంభించినప్పుడు తన ఇంట్లో నిర్బంధంలో ఉన్న ఆరాధనకు ప్రభువు స్వస్థతను అనుగ్రహించారు. చేతికి ఫ్రాక్చర్‌యైన నిర్మల కోసం విశ్వాసులు ప్రార్థించగా ఆమె త్వరగా కోలుకుంటుంది.

లత, లక్ష్మి, గీత, కితప్పలకు సంతానం కలగాలని. కస్తూరి మరియు ఆమె భర్త మధ్య విభేదాలు పరి ష్కరించబడటానికి మరియు ప్రభువులో వారు శాంతిని కనుగొనడానికి మరియు వారి శారీరక బలహీనతల నుండి స్వస్థత కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న నిర్మలకి స్వస్థత కొరకు.

అక్టోబర్
28
సోమవారం

## నిడగుండి

### మంజ్య నాయక్ & ఎల్. రత్న

జయశ్రీ అనే విశ్వాసి ఆమె భూమి సమస్యను ప్రార్థన ద్వారా పరిష్కరించబడింది. సోమిలీ భాయ్ ప్రార్థన ద్వారా గుండె సమస్య నుండి నయం చేయబడింది. లక్ష్మమ్మ ప్రార్థన ద్వారా యేసుక్రీస్తును అంగీకరించిన తరువాత, మూడు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్న ఆమె సోదరుడికి మూడు సంవత్సరాల తరువాత డబ్బు తిరిగి ఇచ్చేలా దేవుడు సహాయం చేశాడు. బేకరీ ప్రారంభించడానికి పని వెతుక్కుంటూ తిరుగుతున్న ప్రదీప్ అనే వ్యక్తిని దేవుడు అనుగ్రహించాడు. తన విశ్వాసం వలన ప్రభుత్వ ఉద్యోగం పోగొట్టుకున్న విజయలక్ష్మి ప్రార్థన ద్వారా తిరిగి పొందుకుంది.

ఉప్పల్దిన్నితండాలోని బంజారా విశ్వాసుల రక్షణ కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు. ఎడమ కాలు, కుడి వేళ్లు వాపుతో ఆస్పత్రిలో చేరిన కస్తూరిబాయి కొరకు, లివర్ సమస్యతో చికిత్స పొందుతున్న రాజుకు స్వస్థత కొరకు. మద్యానికి బానిసై కుటుంబ సమస్యలకు కారణమైన సంతోష్ కుమ్మిని రక్షణ కొరకు. ఇంటి నుండి అదృశ్యమైన శివానంద తన కుటుంబానికి తిరిగి రావడానికి. ప్రభువు యోగేష్, మోనిష్ మరియు జగదీష్‌లకు తగిన జీవిత భాగస్వాములను అనుగ్రహించునట్లు.

# ఆంధ్రప్రదేశ్

## కొత్తచెరువు

### దేశాయ్ దిలీప్ భాయ్ & రంధే లక్ష్మీబెన్

పైరాపురం, వైలివల్లి, జానకంపల్లి మరియు లోచార్య గ్రామాలలో సువార్త ప్రకటనకు అనుకూల వాతావరణాన్ని బట్టి. ఓబులమ్మ క్రీస్తుపై విశ్వాసం ఉంచి హృదయపూర్వకంగా ప్రార్థించినప్పుడు, ప్రభువు కరుణించి కాళ్ళ వాపు నుండి స్వస్థపరిచారు. సాయినగర్ గ్రామానికి చెందిన కీర్తన తనపై విధించిన రూ.30,000 జరిమానా కోసం మనస్ఫూర్తిగా ప్రార్థించగా ప్రభువు కరుణించడంతో జరిమానా మాఫీ అయింది.

నారాయణన్ కిడ్నీ వ్యాధి నుండి స్వస్థత పొందాలని. కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నా కాలు నొప్పులతో బాధపడుతున్న నాగలక్ష్మి, లక్ష్మమ్మ కొరకు. లోక్‌సర్ల గ్రామంలో నూతనంగా ప్రారంభించనున్న ఆరాధన బృందం కోసం. క్రైస్తవ విశ్వాసం కారణంగా వారి స్వంత కుటుంబాల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభావతి మరియు తిరుపతి వారి విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి మరియు వారి కుటుంబ సభ్యుల పశ్చాత్తాపం కోసం. చర్చి నిర్మాణం కోసం సాయినగర్‌లో స్థలం కొనుగోలు చేసేందుకు. విశ్వాసి అజయ్‌కి ఉద్యోగం దొరుకునట్లు.

## అక్టోబర్ 29 మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి హత్నీల్‌హింగ్ దల్‌జాకం

## కుప్పం

**వెంకటేశన్ సి & ఎన్ శశికళ**

సిసల కలి గ్రామంలో నూతన ప్రార్థన బృందం ప్రారంభమైంది. పండపల్లి గ్రామంలో 3 రోజుల ఉపవాస ప్రార్థనలో 60 మంది పాల్గొని దేశం కోసం ప్రార్థనలు నిర్వహించారు. ఫ్యామిలీ క్యాంప్‌కు హాజరైన నాగరాజ్, పునీత దంపతులు తమ జీవితాల్లో వచ్చిన విభేదాలను వదిలేసి కలిసి జీవిస్తున్నారు. 5 కుటుంబాలు సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్నాయి.

ఈ పండుగల నెలల్లో విశ్వాసులకు ఇతరుల నుండి ఇటువంటి ఇబ్బందులు లేకుండునట్లు. కొండతిమనపల్లిలో విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం మంచిగా జరుగునట్లు. విశ్వాసుల పొలంలో మంచి పంట కోసం. మిద్దపల్లి, కాడు వానపల్లి గ్రామాల్లో చర్చి కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కోసం. చర్చిల పేర్లను ఎఫ్ఎంపిబి పేరుకు బదిలీ చేయడానికి మరియు గ్రామ రికార్డులలో నమోదు చేయడానికి.

# తమిళనాడు

## చందిరపట్టి

**అర్చన ఎం**

రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు 13 కొత్త నిబంధనలు అన్వేషకులకు పంపిణీ చేయబడ్డాయి. చిన్నారులకు గాస్పెల్ క్లబ్బులు, ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. మంజుల మరియు మురుగన్ కుటుంబసమేతంగా చందిరపట్టి గ్రామంలో సువార్తను ఆసక్తిగా విన్నారు. మౌళి, శివప్రియ జ్వరం నుంచి, సావిత్రి అరవింద్ టైఫాయిడ్ నుంచి స్వస్థతను పొందుకున్నారు. విశ్వాసం నుండి వెనుకకు జారిగిన ధనబాగియం పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చాడు.

చందిరపట్టి గ్రామానికి చెందిన అరుణగిరి మరియు సారమ్మ ప్రభువు యొక్క ప్రేమతో స్పర్శించబడాలని. ప్రభువైన యేసుక్రీస్తును వారి జీవితాలలోకి స్వీకరించడానికి అనేకుల హృదయాలను పరిశుద్ధాత్ముడు తెరవడానికి. పిల్లల మధ్య నిర్వహించే పరిచర్యలపై దేవుని ఆశీర్వాదం కోసం. రవాణా కనెక్టివిటీ చాలా తక్కువగా ఉన్నప్పుడు చుట్టూ ఉన్న అనేక గ్రామాలను సందర్శించడానికి మా మిషనరీలకు దేవుని సహాయం కొరకు. ప్రభువు వారికి మంచి ఆరోగ్యం అనుగ్రహించునట్లు.

అక్టోబర్ 30 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

### పుట్టిన రోజు

శ్రీమతి ఎస్తేర్ జాన్ డేవిడ్సన్

## వర్లీ బైబిల్ అనువాదం

### అబ్రగం జి & హేమలత

వర్లీ భాషలో మత్తయి మరియు మార్కు సువార్తల ను ప్రూఫ్ రీడింగ్ చేయడానికి ప్రభువు మాకు సహాయం చేశాడు. పాటలను వర్లీ భాషలో టైప్ చేసి ప్రింట్‌కి పంపగలిగాము. బైబిల్‌లో ఉపయోగించిన ప్రధాన పదజాలానికి సమానమైన అనువాదం చేయుటలో దేవుని నడిపింపును బట్టి. మిషనరీ కుమారుడి కడుపు నుండి 6.5 మిమీ కణితి కరిగిపోయింది. మన మిషనరీలు తమ ద్విచక్రవాహనాన్ని పార్క్ చేసి ఉంచినప్పుడు ఒక ఓవర్ హెడ్ ఎలక్ట్రికల్ కేబుల్ తెగి లైవ్ వైర్ వాహనంపై పడిన ప్రమాదంలో ప్రభువు వారిని ఘోర ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించాడు. క్రొత్త నిబంధన యొక్క అనువదించబడిన వర్లీ వెర్షన్‌తో పాటు కీర్తనలను చేర్చడానికి మేము సిద్ధమవుతున్నప్పుడు దేవుని మార్గదర్శకత్వం కోసం. ప్రాజెక్ట్‌లో సహాయం చేసే అనువాదకుల కోసం మరియు వారి మంచి ఆరోగ్యం కోసం. వర్లి విశ్వాసుల మధ్య మంచి పరిచర్య కొరకు. అనువదించబడిన భాగాలు ప్రూఫ్ రీడింగ్ కొరకు. క్షీణిస్తున్న కంటి చూపుతో పోరాడుతున్న మా మిషనరీకి స్పష్టత కోసం.

## మేచేరి

### ధర్మరాజ్ ఆర్ ఆర్ & మరియసెల్వి

తంగమాల్, లక్ష్మి, కళ మరియు దివ్య కొత్తగా ఆరాధనకు హాజరయ్యారు. దురైస్వామి, పూనమల్ పట్టుదల ప్రార్థనల వల్ల పొలాల్లో పంట బాగా పండింది.

మాట్లాడటం మొదలుపెట్టని మూడేళ్ల బాలుడు కవి పుగల్ కోసం. డెంగ్యూ గురైన ఏసుదాస్ క్రమంగా కోలుకుంటున్నాడు మరియు తన ఉద్యోగానికి వెళ్లడానికి సిద్ధపడునట్లు. సెల్వరాజ్, మురుగేషన్, మూర్తి మరియు గోపి మద్యపానం మానేయాలని. శ్రీనివాసన్ మరియు ప్రియ దంపతులకు దేవుడు పిల్లలను అనుగ్రహించునట్లు.

## ప్రభువు కంటికి రెప్పలా కాపాడుతాడు!

ఒడిశాలోని జాషిపూర్ ఫీల్డ్‌లోని కడకుట్టి గ్రామానికి చెందిన విషయ్ సాతు తన మూడేళ్ల కుమార్తె ఆడుకుంటుండగా కాలుతున్న కట్టెల పొయ్యి మీద కాలు జారింది, కాలిపోతున్న కర్ర ఆమె కంటికి గుచ్చుకుంది. సాతు తన కుమార్తెను ఆసుపత్రికి తీసుకెళ్లే ముందు ప్రార్థన కోసం చర్చికి తీసుకువచ్చాడు. అద్భుతం ఏంటంటే ఆ చిన్నారి ఇప్పుడు పూర్తిగా కోలుకుంది. ప్రార్థన ద్వారా దేవుడు తన కుమార్తెకు చూపును ఎలా పునరుద్ధరించాడో సాతు తన సాక్ష్యాన్ని పంచుకుంటున్నాడు. దేవునికే మహిమ కలుగును గాక!

## అక్టోబర్ 31 గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి జుచానో యంతన్ త్సాంసే

## దక్షిణ జోన్


### పాల్ ధయాసింగ్ & బెనిల్డా

కాళ్ళలో వడి నడవలేని స్థితిలో ఉన్న పాలతొట్టనపల్లికి చెందిన రాజమ్మ ప్రార్థనతో వైద్యం పొందింది. వెప్పనపల్లి ఫీల్డ్‌లోని బండికూరి చర్చి చుట్టుపక్కల 7 గ్రామాలలో నిరంతరాయంగా సువార్త ప్రచారానికి ప్రభువు సహాయం చేశారు. 3 సంవత్సరాలుగా నడవలేని స్థితిలో ఉన్న సిక్కత్తోటి ప్రార్థన ద్వారా దేవుడు నడిచేలా చేశాడు. భువనేశ్వరికి సుఖప్రసం జరిగింది. కావేరీపట్నానికి చెందిన కనక ఛాతి నొప్పి నుండి స్వస్థత పొందింది. నాలుగు చోట్ల ఫిల్మ్ పరిచర్య, స్కిట్ పరిచర్య జరిగాయి. సరోజమ్మ మనవడు తబల్మేడును దేవుడు ప్రమాదం నుండి కాపాడాడు. వనమంగళం చర్చిలో నలుగురు వ్యక్తులు తమ విశ్వాసాన్ని ప్రకటించారు. థాలి ఫీల్డ్‌కు చెందిన దురైసింగ్ మరియు రెజీనా కుటుంబానికి వారి 10 లక్షల అప్పు తీర్చడానికి దేవుడు సహాయం చేశాడు.

పక్షవాతం నుండి కుట్టమాను స్వస్థత కొరకు. కొత్తూరు, నటరాజ్ కిడ్నీ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు. ఉత్తరపల్లి చర్చిలో విశ్వాసం నుండి వెనుదిరిగిన విశ్వాసులు మళ్లీ తిరిగి చర్చికి వచ్చునట్లు. శివానిపల్లి చర్చి నిర్మాణం కొరకు. మణింబాడి చర్చి చుట్టుపక్కల గ్రామాలలో సువార్త పరిచర్య కొరకు. సామనపల్లి గ్రామానికి చెందిన విజయమ్మ కుటుంబంలో శాంతి కొరకు. అంశెట్టి పాలంలో ఉమ భర్త అశోక్, కుమారతీన మద్యబానిసత్వం నుండి విడుదల కొరకు. దేవానందం చర్చిలో సమస్యలు సమసిపోవాలి. సంగీతకు సంతానం కలుగునట్లు. కామచ్చి, గ్రేసీ, శబరి మరియు అన్నామలై కు తగిన జీవిత భాగస్వాముల కొరకు. కాలింగ్ కావరం గ్రామానికి చెందిన శివమ్మకు సుఖప్రసవం కొరకు. పెరియమలై ట్రైనింగ్ సెంటర్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అడ్డంకులు త్వరలో తొలగిపోవునట్లు.

## పాములపై అధికారం!

కర్ణాటక హుబ్లీ ప్రాంతంలోని మా మిషన్ ఫీల్డ్‌లో పనిచేస్తున్న స్థానిక సువార్తికుడు ఎల్లప్ప తలుపు పక్కన పెద్ద నల్ల నాగుపాము ఉంది. ప్రమాదం గురించి తెలియక ఎల్లప్ప భార్య ఇంట్లో పనులు చేసుకుంటూ ఆమె ప్రమాదవశాత్తు విషపూరిత పాముపై పడగా అది బుసలు కొట్టి, కాటువేయడానికి పైకి లేచింది. భయంతో ఆమె యేసు అని కేకలు వేయగా పాము వెనక్కి వెళ్ళింది, తరువాత అది చంపబడింది. ప్రభువు పాము నుండి రక్షించాడు. హల్లెలూయా!


FMPB
NAVODAYA TEAM
EN
FUEGO
Is not this a brand plucked out from the fire? - Zec 3:2
YOUTH
CAMP
10th Oct 10 am - 12th Oct 5 pm
2024
MUSIC
GAMES
WORKSHOPS
MISSIONS
SPEAKERS
JAMES EBENEZER
Pastor - One Church - Mumbai
PHILIP CHERIAN
Formations Ministry, Vellore
PRIYA ARISTOTLE
Advocate on Record - Supreme Court - Delhi
RAVI RATHOD
FMPB - Missionary - Bihar
15+
REGISTER
Registration Fee
Rs. 800/-
CONVENERS
P.J. Ramya Raju & Shanti
7708836465, 9444333072
LOCATION
VENUE
Cedar School Campus
(formerly AMG)
Bhimili - Visakhapatnam
For further details Contact
Jacob Raj Kumar 9849340295
Vanya Francis 8142311923
John Jacob 9885226616


friends missionary prayer band
STATE CONFERENCE 2024
New Delhi
Theme:
Who Am i
2 Samuel 7: 18
Date :
31.10 2024
Time
9:30 am - 5:30 pm
Vanue :
Mount Carmel,School
Dwarka Sector 22
New Delhi
GUEST SPEAKER :
REV.JOHN BERLIN
GS -FMPB
MISSION SHARING :
Mr.Muthaiah Samuel
Jharkhand Team
SEPARATE SESSIONS FOR CHILDREN & YOUTH
VISION & MISSION SONGS ,POWERFUL SERMON, LIVE MISSION SHARING,LIVE TESTIMONY
Contact :9941111745,9868528354,9810453669
FMPB Delhi NCR C128, Sainik Nagar,
Uttam Nagar, New Delhi-110059

**399**
**మిషనరీ ఆల్బం**

రెవ. జంగ్కోలున్ (హెలూన్) తౌతంగ్ గారు మణిపూర్ రాష్ట్ర కంగ్ పోక్పి జిల్లా ఫైమాల్ గ్రామస్తులైన శ్రీ హెమ్ కోసెయ్ తౌతంగ్ - శ్రీమతి నేమ్నాహ్ దంపతులకు పెద్ద కుమారునిగా జన్మించారు. వీరికి ఐదుగురు సహోదరులు ఒక సహోదరీ కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగియైన వీరి తండ్రి గారు తమ పిల్లలకు మెరుగైన భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో వీరి చిన్నప్పుడే ఇంఫాల్ పట్టణానికి తరలి వెళ్లారు. సద్భక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించిన జంగ్కోలున్ గారు చిన్ననాటి నుండే సండే స్కూల్ కు, సంఘ కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ లోతైన విశ్వాసాన్ని కలిగి జీవించేవారు. 1996 అక్టోబర్ 26 వ తారీఖున జరిగిన ఒక ముఖ్యమైన సంఘటన ద్వారా ఆయనకు తిరిగి జన్మించిన అనుభవం, ఆత్మీయ నడిపింపు కలిగాయి. ఆ తర్వాత ఆయన ఏడు సంవత్సరాల పాటు న్యూ లంబు లేన్ సిబిసిఏ చర్చి నందు సండే స్కూల్ టీచర్ గాను, యవ్వనస్తుల బృంద నాయకునిగాను దైవ పరిచర్య చేశారు. 2 తిమోతి 1:9 ద్వారా దేవుడు ఆయనతో మాట్లాడటంతో ఆయన సెప్టెంబర్ 2000 సంవత్సరంలో దైవ పిలుపుకు విధేయత చూపుతూ సంపూర్ణ కాల పరిచర్యకు తనని తాను సమర్పించుకున్నారు. 2007 జూన్ నెలలో మణిపూర్ విశ్వవిద్యాలయం నుండి ఎంఏ పట్టా తీసుకున్న తర్వాత ఆయన ఎఫ్ఎంపిబిలో సంపూర్ణ కాలపరిచారుకునిగా చేరారు. ఒక సంవత్సరం పాటు కాన్పూర్ లోని ఎన్ఐఎం నందు శిక్షణ తీసుకున్న తర్వాత ఆయన్ను కాన్పూర్ కేంద్ర కార్యాలయం పరిచర్య కోసం నియమించడం జరిగింది.

సహోదరి గ్రైతియాంచింగ్ హౌజల్ గారు మణిపూర్ రాష్ట్ర చురాచాంద్ పూర్ జిల్లా వాస్తవ్యులైన (లేటు) శ్రీ నిన్జతున్ హౌజల్ - (లేటు) శ్రీమతి నేమ్జతంగ్ దంపతులకు 2వ కుమార్తెగా 1985 ఆగస్టు 17వ తారీఖున జన్మించారు. వీరికి నల ుగురు సహోదరీలు ఒక సహోదరుడు కూడా ఉన్నారు. దైవభక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించిన ఈమె, చిన్ననాటి నుండే మంచి క్రైస్తవ విలువలతో పెరిగి పెద్దవారయ్యారు. సంఘ పెద్దయైన వీరి తండ్రి గారు అనేకమంది మిషనరీలకు దాతృత్వం వహిస్తూ ఉండేవారు. 1990లో, వీరి చర్చిలో నిర్వహించిన ఒక చిన్నారుల ప్రార్థనా కూడికలో సహోదరి హౌజల్ యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. సహోదరి హౌజల్ గారు తన బిటిహెచ్‌ను త్రివేండ్రం బైబిల్ కళాశాల నందు, ఎండివ్ పట్టభద్ర విద్యను మణిపూర్ లోని గ్రేస్ బైబిల్ కళాశాలలోనూ పూర్తి చేశారు. వీరు రెండు సంవత్సరాల పాటు అప్పర్‌లమ్కలో ఉన్న ఈబీసీసీ చర్చి నందు సండే స్కూల్ బాధ్యతలను కూడా నిర్వహించారు. ఆ తర్వాత జూన్ 2008 జూన్ నెలలో ఎఫ్ఎంపిబి మిషనరీగా చేరి ఎన్ఐఎం నందు ఒక సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్నారు. ఆ తరువాత వీరిని ఛత్తీస్‌ఘర్ లో ఉన్న పతల్గావ్ బాలికల హోం పరిచర్యకై పంపడం జరిగింది.

రెవ జంగ్కోలున్ తౌతాంగ్ - గ్రైతి యాన్చింగ్ హౌజల్ ల వివాహం 2010 జనవరి 29వ తారీఖున జరిగింది. ఆ తర్వాత, దంపతుల ుగా వీరు బెహత-దేవా, గోండ్ చిల్డ్రన్ హోమ్‌లలో దైవ పరిచర్యకై పంపబడ్డారు. 2018 నుండి ఇప్పటి వరకు ఘాతంపూర్ మిషను ఫీల్డులో పరిచర్య చేస్తూ ఉన్నారు.

దేవుడు వీరిని ముగ్గురు చిన్నారులతో ఆశీర్వదించారు. పెద్ద కుమార్తె ప్రిస్కిల్లా 2016 మార్చి 21 న జన్మించింది, ఇప్పుడు 2వ తరగతి చదువుతోంది. వీరి 2వ కుమార్తె 2017 జూలై 17న జన్మించగా, ఇప్పుడు 1వ తరగతి చదువుతోంది. వీరిద్దరూ తమ నాయనమ్మ తాతయ్య గారితో పాటు మణిపూర్ లో ఉంటారు. వీరి కుమారుడు స్టీఫెన్ 2022 ఏప్రిల్ 25న జన్మించాడు, ఇతను తన తల్లిదండ్రుల దగ్గరే ఉంటాడు.

ఎంతో నిబద్ధతతో పరిచర్య చేస్తున్న ఈ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటూ ఉండగలరు.



**రెవ. జంగ్కోలున్ తౌతంగ్ & శ్రీమతి గ్రైతియాంచింగ్ హౌజల్ కుటుంబం**

GO OR SEND

# friends missionary prayer band

# KARNATAKA STATE CONFERENCE 2024

**PLACE**

## INDIA CAMPUS CRUSADE FOR CHRIST

Hennur Road, Lingarajapuram, Bangalore - 84.

## Oct. 11 - 13

FRI & SAT - 8.00 AM TO 8.00 PM

SUNDAY - 8.00 AM TO 4.30 PM

**THEME** Who Am I (2 Samuel 7:18)

### GUEST SPEAKERS

- Rev. S. John Berlin, GS, FMPB (Inaugural)
- Dr. Prabhu Singh
- Rev. Sagar Sundar Raj
- Rev. I.K. Abraham
- Mrs. Christy Rajan
- Dr. E. Rajan (Young Couples)
- Mr. Deepak Chander M Scripture Union, (Youth & Teens)

**Vision / Mission of the Conference:**

- To see the Great Commission come alive.
- To develop a heart for mission among disciples of Jesus
- To renew our commitment/involvement for Mission & witness

**Objectives to achieve the vision:**

- Identify new partners inspired to go as Missionaries, inspired to pray & inspired to give.
- Engage every member/house to pray for missions
- Create new prayer cells and equip young leaders.




**FMPB - KARNATAKA SNEHALAYA**

# 173, 4th Cross, Chikkanappa Layout, Byrathi, Kothanur, Bengaluru - 560 077

☎: Rev. Vijay - 9444390166, Rev. Elangovan - 9902288750, Rev. Justin - 7889050020, Bro. Ananda Kumar - 9686436937, Rev. Raja (Hubballi) - 9036671342, Rev. Robert (KGF) - 9854373422. E-mail: vijaypisaac@fmpb.org

**Pray, Participate & Be Blessed**


***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***